

సింహాద్రి నాల్గో యూనిట్‌లో ఉత్పత్తి పునరుద్ధరణ

పరవాడ, జూన్ 6: సింహాద్రి సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎన్టీపీసీ)లోని 500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాల్గో యూనిట్‌లో గురువారం తెల్లవారుజామున ఉత్పత్తి ప్రారంభమైంది. ఇదే యూనిట్‌కు సంబంధించి బాయిలర్ ట్యూబ్‌ల్లో రంధ్రాలు ఏర్పడడంతో మంగళవారం అర్ధరాత్రి ఉత్పత్తి అర్ధాంతరంగా నిలిచిపోయిన సంగతి తెలిసిందే. అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టి యూనిట్‌లో ఉత్పత్తిని పునరుద్ధరించారు. ప్రస్తుతం ప్లాంట్‌లో అన్ని యూనిట్‌ల్లోనూ ఉత్పత్తి పూర్తిస్థాయిలో జరుగుతుందని అధికారులు తెలిపారు.

...అంతా ఆయనే చేశారు

జగన్ వ్యవహారశైలే కొంపముంచింది



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

"ఐదేళ్లలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించాం. డీబీటీ పేరుతో నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేశాం. వార్డు వలంటీర్ల ద్వారా ఇంటింటికీ ప్రభుత్వ పథకాలను చేరవేశాం. ఇంతకంటే ఇంకేం చేయాలి. ప్రజలంతా మాకే ఓటేస్తారు. మా గెలుపు ఖాయం. మళ్లీ అధికారాన్ని నిలబెట్టుకుంటాం"...అంటూ బీరాలు పలికిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, నేతలు మంగళవారం వెలువడిన ఫలితాలను చూసి కంగుతిన్నారు. ఘోర పరాజయానికి గల కారణాలను తమ సన్నిహితులతో పంచుకుంటున్నారు.

- ఓటమిపై అంతరంగిక సంభాషణల్లో వైసీపీ అభ్యర్థులు, నేతల విశ్లేషణ
- వార్డు/గ్రామ సచివాలయాలు, వలంటీర్ల పేరుతో ఎమ్మెల్యేలు, పార్టీ నేతలకు ప్రజలతో సంబంధాలు లేకుండా చేశారు
- ఐదేళ్లలో ఎలాంటి ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంతో యువత, నిరుద్యోగుల్లో తీవ్ర వ్యతిరేకత
- క్రమబద్ధీకరణకు సవాలక్ష ఆంక్షలతో సచివాలయ ఉద్యోగుల్లోనూ అసంతృప్తి
- ప్రభుత్వమే మద్యం దుకాణాలను నిర్వహించడం పార్టీ ఓటమికి మరో కారణం
- నాసిరకం మద్యం తాగినవారు అనారోగ్యం పాలవ్వడంతో వారి కుటుంబ సభ్యుల్లో వైసీపీపై ఆగ్రహం
- బటన్ నొక్కితే చాలు... అదే పరిపాలన అనుకున్నారు
- ఐదేళ్లలో సీఎంగా ప్రజల్లో తిరగకపోవడం, ప్రజా ప్రతినిధులకు కలిసే అవకాశం ఇవ్వకపోవడం, ఏకపక్ష నిర్ణయాలు, ఒంటెత్తు పోకడలే దారుణ పరాజయానికి కారణం
- ఎన్నికల్లో ఎంత డబ్బు పెట్టినా ఉపయోగం లేకుండా పోయిందని సన్నిహితుల వద్ద ఆవేదన

గడచిన (2019) ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లాలో 11 ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకుంది. నగరంలోని తూర్పు, దక్షిణ, ఉత్తర, పశ్చిమ నియోజక వర్గాల్లో టీడీపీ అభ్యర్థులు గెలిచినప్పటికీ కొద్దిరోజులకే దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ వైసీపీ పంచన చేరిపోయారు. అయితే ఈసారి జరిగిన ఎన్నికల్లో ఏజెన్సీ పరిధిలోని అరకులోయ, పాడేరు మినహా మిగిలిన 13 నియోజక వర్గాల్లో కూటమి (తెలుగుదేశం, జనసేన, బీజేపీ) అభ్యర్థులు ఘన విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థులు భారీ తేడాతో ఓటమి పాలయ్యారు. అందుకు గల కారణాలను వారు ఇప్పుడు విశ్లేషించుకుంటున్నారు. తాజా ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల కంటే దీటుగా డబ్బులు ఖర్చుపెట్టినా ఘోరంగా ఓటమి పాలవ్వడం ఆశ్చర్యంగా ఉందని కొందరు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ పరిస్థితికి సీఎం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి వ్యవహారశైలే కారణమని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుంచే వార్డు వలంటీర్లు, వార్డు/గ్రామ సచివాలయాల పేరుతో ఎమ్మెల్యేలు, పార్టీ నేతలకు ప్రజలతో సంబంధాలు లేకుండా చేశారని విమర్శిస్తున్నారు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక నుంచి, వారికి వాటిని అందజేసే బాధ్యత వరకూ అంతా వలంటీర్లు, సచివాలయ సిబ్బందికి అప్పగించడంతో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలుగా ఉన్న తాము నామమాత్రంగా మారిపోయామని వాపోతున్నారు.

అలాగే గత ఐదేళ్లలో గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగాలు తప్పితే ఎలాంటి ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం, ఒక్కసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకపోవడం, చివర్లో హడావుడిగా విడుదల చేసినప్పటికీ ఆచరణలో పెట్టకపోవడం వల్ల యువత, నిరుద్యోగుల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత నెలకొందని అభ్యర్థులు, నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇక గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులను క్రమబద్ధీకరించే విషయంలో సవాలక్ష ఆంక్షలు పెట్టడంతో వారిలో కూడా ఉద్యోగం కల్పించారనే కృతజ్ఞత పోయి, అసంతృప్తి పేరుకు పోయిందని పేర్కొంటున్నారు.

కొంపముంచిన మద్యం వ్యాపారం

తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం పాలసీని మార్చడం కూడా తాజా ఎన్నికల్లో ఓటమికి కారణంగా కొందరు అభ్యర్థులు, నేతలు విశ్లేషిస్తున్నారు. గతంలో ఉన్న ప్రైవేటు మద్యం దుకాణాలను తొలగించి, ప్రభుత్వమే మద్యం దుకాణాలను నిర్వహించడం కూడా పార్టీ ఓటమికి దారితీసిందంటున్నారు. తమ పార్టీ నేతలే కొన్ని మద్యం డిస్టిలరీలను లీజుకు తీసుకుని అక్కడ తయారయ్యే నాసిరకం మద్యాన్ని దుకాణాల్లో విక్రయించడం మొదలెట్టారని, కూలీలు, దిగువ మధ్య తరగతి ప్రజలు ఆ మద్యం తాగి అనారోగ్యం పాలవ్వడంతో వారి కుటుంబ సభ్యుల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఏర్పడిందని అభిప్రాయపడుతున్నారు. మరోవైపు మద్యం ధరలను విపరీతంగా పెంచేయడం, కావాల్సిన బ్రాండ్లు అందుబాటులో లేకుండా చేయడంతో మందుబాబులు కూడా ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారన్నారు. అమ్మఒడి, చేయూత, ఆసరా వంటి పథకాల విషయంలో ప్రభుత్వంపై ప్రజల్లో ... మిగతా 7వ పేజీలో

వలంటీర్లతోనే భారీ నష్టం

- ఓటమిపై గొంతు విప్పుతున్న వైసీపీ నేతలు -7లో

పోస్టల్ ఓట్లలో కూటమి హవా

అభ్యర్థులకు మద్దతుగా నిలిచిన ఉద్యోగులు

- బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్‌కు 62.96 శాతం ఓట్లు
- వైసీపీ తరువాత మూడో స్థానం నోటాదే
- జిల్లాలో పలువురికి దక్కని డిపాజిట్లు
- స్వతంత్రుల కంటే నోటాకే ఎక్కువ ఓట్లు



పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పరిశీలిస్తున్న కౌంటింగ్ సిబ్బంది (ఫైల్)

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి)

అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులకే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువగా వచ్చాయి. గత ఎన్నికల్లో వైసీపీకి ఓటేసిన ఉద్యోగులు ఈసారి కూటమికి జైకొట్టారు. కొన్నిచోట్ల వైసీపీ అభ్యర్థులు సామాజిక సమీకరణలు, ఉద్యోగులను ప్రలోభ పెట్టి ఓట్లు వేయించుకున్నా, మెజారిటీ ఓటర్లు కూటమి అభ్యర్థులకు మద్దతుగా నిలిచారు.

ఎన్నికల విధులకు హాజరైన ఉద్యోగులు, పోలీసు, రవాణా, విద్యుత్, వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొనే అవకాశాన్ని ఈసారి ఎన్నికల కమిషన్ ఇచ్చింది. గతంలో ముందుగా ఎన్నికల అధికారికి దరఖాస్తు చేసుకొని బ్యాలెట్ పత్రాన్ని పొంది తమకు నచ్చిన వారికి ఓటు వేసి కవర్‌ను ఆర్వో కార్యాలయంలో అందజేసేవారు. ఈ క్రమంలో పోటీలో వున్న అభ్యరులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను కొనుగోలు చేసి పార్టీ తరఫున వారు తీసుకెళ్లి ఆర్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాక్సుల్లో వేసేవారు. ఈ పద్ధతి అధికార పార్టీకి అనుకూలంగా ఉండేది. దీనికి భిన్నంగా ఈసారి ఎన్నికల సంఘం నిబంధనలు మార్చి అమలు చేసిన సంగతి తెలిసిందే. పోస్టల్ బ్యాలెట్ కోసం ప్రత్యేకంగా మూడు రోజుల పాటు నియోజకవర్గ కేంద్రాల్లో ఆర్‌వోల సమక్షంలో పోలింగ్ నిర్వహించారు. ఆ పరిధిలోని వారే కాకుండా రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో ఓటు ఉన్నా, అక్కడ పనిచేస్తూ ఎన్నికల విధుల్లో వున్నవారు అక్కడ పోస్టల్ బ్యాలెట్‌లో పాల్గొనేలా వెసులుబాటు కల్పించారు. దీంతో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు భారీగా పోలయ్యాయి.

అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో ఎవరికి ఎన్ని?..

పార్లమెంట్ పరిధిలో అనకాపల్లి, నర్సీపట్నం, చోడవరం, మాడుగుల, ఎలమంచిలి, పాయకరావుపేట, పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ పార్లమెంట్ స్థానానికి 15 మంది అభ్యర్థులు బరిలో ఉండగా మొత్తం 19,125 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి. ఇందులో 292 ఓట్లు తిరస్కరణకు గురయ్యాయి. దీంతో 18,833 అర్హత గల ఓట్లను లెక్కించారు. పోస్టల్ బ్యాలెట్‌లలోనూ దాదాపు అన్ని నియోజకవర్గాల్లో కూటమి తరఫున బీజేపీ అభ్యర్థి సీఎం రమేశ్‌కు అత్యధికంగా 12,042 ఓట్లు వచ్చాయి. వైసీపీ అభ్యర్థి బూడి ముత్యాలు నాయుడుకు 5,777 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి వేగి వెంకటేశ్‌కు 818 ఓట్లు దక్కాయి. ఇతర అభ్యర్థులు పలకా శ్రీరామూర్తికు 75, నమ్మి అప్పలరాజుకు 30, ఆదారి శరత్‌చంద్రకు 27, వడ్లమూరి కృష్ణస్వరూప్‌కు 8, కర్రి విజయలక్ష్మికి 13, తుమ్మగుంట అప్పలనాయుడుకు 7, గార సూర్యారావుకు 8, జున్నుమూరి శ్రీనివాస్ 6, తుమ్మపాల హరిశంకర్‌కు 9, పెట్ల నాగేశ్వరరావుకు 5, సిద్దా లోవరాజుకు 7, వంకాయల రామచంద్రరావుకు ... మిగతా 8వ పేజీలో



అమ్మవారిని చీరలతో అలంకరించిన దృశ్యం

తాకాశివీధి నూకాంబికకు 101 చీరలతో అలంకరణ

ప్రసిద్ధి చెందిన స్థానిక తాకాశివీధి నూకాంబిక అమ్మవారిని చీరలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. గురువారం జ్యేష్ఠ అమావాస్య సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు సమర్పించిన 101 చీరలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి చీరల అలంకరణలో ఉన్న నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు.

\- అనకాపల్లి టౌన్

గోదాముకు ఈవీఎంల తరలింపు

అనకాపల్లి రూరల్, జూన్ 6: ఓట్ల లెక్కింపు పూర్తి కావడంతో కౌంటింగ్ కేంద్రం నుంచి ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు, పోస్టల్ బ్యాలెట్ ఓట్లను గోదాముకు గురువారం తరలించారు. కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, ఎస్పీ కేవీ మురళీకృష్ణ పర్యవేక్షణలో ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఈ తరలింపు ప్రక్రియను నిర్వహించారు. జిల్లా ఎస్పీ కార్యాలయం వెనుక భాగంలో గల గోదాముల్లో ఈవీఎంలను భద్రపరిచారు. ఈ తరలింపు ప్రక్రియలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



ఈవీఎంలను గోదాముకు తరలించి సీలు వేయిస్తున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

దొడ్డిదారి బదిలీలకు బ్రేక్



- ఉమ్మడి జిల్లాలో 69 మంది టీచర్లకు షాక్
- నగర పరిసరాల్లో పోస్టింగ్ కోసం ఎన్నికల ముందు వైసీపీ నేతలకు రూ.లక్షలు సమర్పించుకున్న ఉపాధ్యాయులు
- అప్పట్లో ఎక్కడా ఖాళీలు లేకపోవడంతో జూన్ నుంచి పోస్టింగ్స్ ఇవ్వాల్సిందిగా ముందస్తు ఉత్తర్వులు
- ఇప్పుడు ప్రభుత్వం మారడంతో వాటిని రద్దు చేస్తూ పాఠశాల విద్యా శాఖ కమిషనర్ ఆదేశాలు

విశాఖపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి):

ఎన్నికల ముందు విద్యా శాఖ చేపట్టిన దొడ్డిదారి బదిలీలకు ఉన్నతాధికారులు చెక్ పెట్టారు. ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ఈ ఏడాది ఫిబ్రవరి 21 నుంచి ఏప్రిల్ 12వ తేదీ వరకు జారీచేసిన మొత్తం ఎనిమిది ప్రొసీడింగ్స్‌కు రద్దు చేస్తూ పాఠశాల విద్యా కమిషనర్ సురేష్‌కుమార్ గురువారం ఉత్తర్వులు ఇచ్చారు. ఎన్నికల అనంతరం...అంటే జూన్ తరువాత బదిలీ ఉత్తర్వులు అమలులోకి వస్తాయని ఇచ్చిన ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకోవద్దని డీఈవోలకు కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి విశాఖ జిల్లాలో సుమారు 69 మంది ఉపాధ్యాయుల బదిలీ ఉత్తర్వులు రద్దయ్యాయి. దీంతో బదిలీల కోసం సగటున నాలుగు లక్షల నుంచి ఐదు లక్షల రూపాయల వరకు ముడుపులు ఇచ్చిన ఉపాధ్యాయులు లబోదిబోమంటున్నారు.

ఉపాధ్యాయుల అక్రమ బదిలీల వ్యవహారంలో ఉత్తరాంధ్రకు చెందిన కీలక వ్యక్తి, ఆయన సహాయకుడు సొమ్ములు వసూలు చేశారని ఉపాధ్యాయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతుంది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత టీచర్ల బదిలీల విషయంలో అనేకసార్లు సాక్షాత్తూ సీఎం పేషీ, మంత్రులు అడ్డగోలుగా వ్యవహరించారు. కౌన్సెలింగ్ ద్వారా మాత్రమే బదిలీలు చేపట్టాల్సి ఉండగా, అస్మదీయులైన వ్యక్తుల ద్వారా వచ్చిన టీచర్లను ప్రభుత్వ ఉత్తర్వుల పేరిట కోరుకున్నచోట పోస్టింగ్ ఇచ్చారు. ఈ వ్యవహారంలో కోట్ల రూపాయలు చేతులు మారాయి. ఓ కీలక నేత, ఆయన కుటుంబ సభ్యులు, వ్యక్తిగత సహాయకుడు...ఎవరికి వారు సొంతంగా కౌంటర్లు పెట్టి వసూళ్లకు పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి. బదిలీల కోసం నగరంలోని రైల్వేన్యూకాలనీలో ఉంటున్న అధికార పార్టీ నేత వ్యక్తిగత సహాయకుడి ... మిగతా 8వ పేజీలో

టీచర్లకు అందని జీతాలు

- పలు శాఖల ఉద్యోగులకు కూడా...
- పింఛన్‌దారులది అదే పరిస్థితి
- ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే కారణం

విశాఖపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి):

కొన్ని శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జీతాలు, రిటైర్డు ఉద్యోగులకు పింఛన్లు ఇవ్వడంలో ఉన్నతాధికారులు విఫలమయ్యారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేలోగా పాలనా వ్యవహారాలు చూడాల్సినవారు ఎందుచేతనో నిర్లిప్తంగా ఉండిపోయారు. దాంతో ఆరో తేదీ వచ్చినా పలు శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జీతాలు, రిటైర్డు ఉద్యోగ/ఉపాధ్యాయులకు పింఛన్లు అందలేదు. ఉపాధ్యాయ, ఉద్యోగుల జీతాల బిల్లులు గత నెల సకాలంలోనే అప్‌లోడ్ చేశారు. రెవెన్యూ, ట్రెజరీతోపాటు కొన్ని శాఖలకు ఈ నెల ఒకటో తేదీ తరువాత జీతాలు అందాయి. మిగిలిన శాఖల ఉద్యోగులంతా జీతాల కోసం ఎదురుచూస్తున్నారు. గత మూడేళ్ల నుంచి జీతాలు, పింఛన్లు సక్రమంగా అందడం లేదు. విడతల వారీగా పదో తేదీన, అప్పుడప్పుడు ... మిగతా 8వ పేజీలో

మార్కెట్‌కు వస్తే ముక్కు మూసుకోవాల్సిందే..

దుర్గంధభరితంగా ఇందిరా మార్కెట్



ఇందిరా మార్కెట్‌లో పేరుకుపోయిన చెత్త

- ఆవరణలో పేరుకుపోయిన చెత్తాచెదారం
- పట్టించుకోని అధికారులు
- వర్తకులు, వినియోగదారులకు తప్పని ఇబ్బందులు

నర్సీపట్నం, జూన్ 6:

ఇందిరా మార్కెట్ పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోయింది. మార్కెట్ ఆవరణ డంపింగ్ యార్డును తలపిస్తోంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చెత్త కుళ్లిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో వర్తకులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.

ఇందిరా మార్కెట్ ఆవరణలో మాంసం, చేపలు, కూరగాయల వ్యర్థాలను పారేస్తున్నారు.అబీద్ సెంటర్‌లోని పండ్లు, పూలు, ఆహార పదార్థాల వ్యర్థాలను కూడా ఇక్కడే వేస్తున్నారు. ఈ దుర్గంధభరిత వాతావరణంలోనే మాంసం, చేపలు విక్రయిస్తున్నారు. పరిస్థితి దారుణంగా ఉన్నా మునిసిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని వినియోగదారులు విమర్శిస్తున్నారు. షిరిడి సాయిబాబా గుడికి వచ్చే భక్తులు, ఎన్టీఆర్ మినీ స్టేడియానికి వచ్చే క్రీడాకారులు, మార్నింగ్ వాక్‌కు వచ్చే మహిళలు, పురుషులు మార్కెట్ నుంచి వచ్చే దుర్గంధం భరించలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. మార్కెట్‌లోని దుకాణాలకు అద్దెలు వసూలు చేసుకుంటున్న మండల పరిషత్ అధికారులు, అందులో వాటా తీసుకుంటున్న మునిసిపల్ అధికారులు చెత్త సమస్యను పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. మునిసిపాలిటీ పరిధిలో ఉన్న ఇందిరా మార్కెట్‌లోని దుకాణాల మీద అద్దెలు మండల పరిషత్ అధికారులు వసూలు చేస్తున్నారు. ఇక్కడ పారిశుధ్యం గురించి అధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై కమిషనర్ పూడి రవిబాబును వివరణ కోరగా మార్కెట్ శుభ్రం చేయాల్సిన బాధ్యత మండల పరిషత్ అధికారులదని చెప్పారు. అయినప్పటికీ మునిసిపాలిటీ పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయిస్తున్నామన్నారు. కూరగాయల వ్యాపారులు సహకరిస్తే ఎప్పటికప్పుడు చెత్త తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

క్రైం... crime news

ఎలమంచిలిలో చోరీ

▸▸ కిలోన్నర వెండి వస్తువులు అపహరణ

ఎలమంచిలి, జూన్ 6 : పట్టణంలోని రంగావారి వీధిలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తన ఇంట్లో వెండి వస్తువులను చోరీ చేసినట్టు బాధితురాలు హైమావతి ఇచ్చిన ఫిర్యాదు చేసినట్టు పట్టణ ఎస్‌ఐ పాపినాయుడు తెలిపారు. ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఈ చోరీ జరిగిందని, సుమారు కిలోన్నర వెండి వస్తువులు చోరీకి గురైనట్టు ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. ఇటీవల హైమావతి కుటుంబ సభ్యులతో కలిసి తీర్థయాత్రలకు వెళ్లి గురువారం వచ్చి చూసేసరికి చోరీ జరిగినట్టు గుర్తించినట్టు తెలిపారు. చోరీ జరిగిన ఇంటిని క్లూస్ టీమ్ నిపుణులు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

ప్రేమించి మోసం చేసిన యువకుడి అరెస్టు

అనకాపల్లిటౌన్, జూన్ 6: పట్టణానికి చెందిన యువతిని పెళ్లి చేసుకుంటానని మోసగించిన యువకుడిని గురువారం అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్టు పట్టణ సీఐ జి. శంకరరావు తెలిపారు. పట్టణానికి చెందిన 23 ఏళ్ల యువతిని మునగపాక మండలం గణపర్తి గ్రామానికి చెందిన ప్రైవేటు ఉద్యోగి మారిశెట్టి శ్యామ్‌కుమార్ (24) నాలుగేళ్లుగా ప్రేమించుకుంటన్నారన్నారు. పెళ్లి చేసుకుంటానని ఆమెను శారీరకంగా లోబరుచుకున్నాడన్నారు. తీరా పెళ్లి చేసుకోమని అడిగితే నిరాకరించడంతో ఆ యువతి గురువారం ఉదయం ఫిర్యాదు చేసిందన్నారు. శ్యామ్‌కుమార్‌ను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్టు సీఐ శంకరరావు తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

దాడి కేసులో వ్యక్తికి రెండేళ్లు జైలు

▸▸ రూ. 4 వేలు జరిమాన

సబ్బవరం, జూన్ 6 : మండలంలోని పైడివాడ అగ్రహారంలో వ్యక్తిపై దాడి చేసిన ఘటనలో అనకాపల్లి 12వ ఎంఎం కోర్టు ముద్దాయికి రెండేళ్ల జైలు శిక్ష విధించింది. సీఐ పిన్నింటి రమణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పైడివాడఅగ్రహారం గ్రామానికి చెందిన గుండాల సంతోషి ఇంటి వద్ద 2022 మార్చి 12న వద్ద బోరు తీయించారు. ఆ సమయంలో తమ ఇంటిపై బురద పడుతుందని పెచ్చిటి దుర్గారావు అనే వ్యక్తి సంతోషి తలపై రాయితో బలంగా కొట్టడంతో రక్తం కారింది. సంతోషి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. పలు పర్యాయాలు విచారణ జరిపిన అనంతరం ముద్దాయిపై నేరం రుజువు అయ్యింది. దీంతో దుర్గారావుకు రెండేళ్ల జైలు శిక్ష, రూ. 4 వేలు జరిమానను కోర్టు విధించిందని సీఐ పిన్నింటి రమణ గురువారం తెలిపారు.

టీడీపీ శ్రేణులపై దాడి చేసిన ఐదుగురికి రిమాండ్

గొలుగొండ/కృష్ణాదేవిపేట, జూన్ 6: మండలంలోని చీడిగుమ్మలలో ఎన్నికల కౌంటింగ్ రోజు టీడీపీ నాయకులు, కార్యకర్తలపై దాడిచేసిన వైసీపీ వర్గీయుల్లో ఐదుగురికి కోర్టు పదిహేను రోజులు రిమాండ్ విధించినట్టు గొలుగొండ ఎస్‌ఐ కృష్ణారావు గురువారం తెలిపారు. ఎన్నికల్లో నర్సీపట్నం ఎమ్మెల్యేగా అయ్యన్నపాత్రుడు విజయం సాధించడంతో మంగళవారం రాత్రి చీడిగుమ్మల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలపై ఆటోలో నర్సీపట్నంలో ఉన్న అయ్యన్నకు అభినందనలు తెలిపేందుకు బయల్దేరగా, దారిలో వైసీపీ వర్గీయులు దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. క్షతగాత్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసి 12మందిపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో లెక్కల రామసత్తిరాజు, కసిరెడ్డి మణికంఠ, కామిరెడ్డి రామకృష్ణ, కూండ్రపు రమేష్, భీమిరెడ్డి గణేష్‌లను బుధవారం అరెస్టు చేశారు. గురువారం అనకాపల్లిలో మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా రిమాండ్ విధించినట్టు ఎస్‌ఐ చెప్పారు. ఈ కేసుకు సంబంధించి మరో ఎనిమిది మంది పరారీలో ఉన్నారన్నారు.

'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'

సబ్బవరం, జూన్ 6 : ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.సీతాలక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం కళాశాల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో వృక్షశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ టీఎంఏ నివేదిత, వైస్ ప్రిన్సిపాల్ బి. శంకర్, సిబ్బంది డాక్టర్ ఎస్ సత్యనారాయణ, ఎంవీ రామకృష్ణ, బి. లక్ష్మి, ఎన్ఎస్ఎస్ పీవో ఎల్ గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన బండారు



మాడుగుల, జూన్ 6 : మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గం విజేత బండారు సత్యన్నారాయణమూర్తి గురువారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబును కలిశారు. ఈ సంద ర్భంగా ఆయన చంద్రబాబుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చంద్రబాబుతో కొద్దిసేపు ముచ్చటించారు.

ముగిసిన పాలీసెట్ కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

అనకాపల్లి రూరల్, జూన్ 6: మండలంలోని రేబాక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారంతో పాలీసెట్ ప్రక్రియ ముగిసింది. ఆఖరి రోజు 1,08,001 నుంచి ఆఖరి ర్యాంకు వరకు కౌన్సెలింగ్ నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఐవీఎస్ఎస్ శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కౌన్సెలింగ్ కొనసాగిందన్నారు. 132 మంది విద్యార్థుల ధ్రువపత్రాలను పరిశీలించి, ఐసీఆర్ పత్రాలను అందజేశారు. ఇందులో 92 మంది బాలురు ఉండగా .40 మంది బాలికలు కౌన్సెలింగ్‌కు హాజరయ్యారన్నారు. శుక్రవారం నుంచి పదో తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. 11వ తేదీన వెబ్ ఆప్షన్స్‌కు మార్పు చేసుకోవచ్చనన్నారు. మరిన్ని వివరాలకు సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్ 8142802794 సెల్ నంబరుకు సంప్రదించాలన్నారు.

...అంతా ఆయనే చేశారు

... 5వ పేజీ తరువాయి

సానుకూలత ఉన్నప్పటికీ, నాసిరకం మద్యం సేవించి సాయంత్రం ఇంటికి చేరుకునే యజమానిని చూసి ఆ ఇంట్లోని సభ్యులంతా జగన్‌కు వ్యతిరేకంగా మారారని విశ్లేషిస్తున్నారు. సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తామని చెప్పి మాట తప్పడం కూడా ప్రజల్లో జగన్ విశ్వసనీయతను దెబ్బతీసిందని నాయకులు అంటున్నారు. ప్రభుత్వ పనితీరుపై వివిధ వర్గాల ప్రజలు ఏమనుకుంటున్నారు...ఇంకా ఏం కోరుకుంటున్నారు?, ఎలాంటి పథకాలు, అభివృద్ధి పనులు చేయాలో నిత్యం ప్రజల్లో తిరిగే నాయకులతో కాకుండా దొడ్డిదారిన ప్యాలెస్‌లో చేరి భజన చేసేవారితో చర్చించడం, వారి సలహాలను తీసుకోవడం జగన్‌తోపాటు తమను కూడా నట్టేట ముంచేసిందని లబోదిబోమంటున్నారు. అదేవిధంగా ఐదేళ్లలో సీఎంగా ప్రజల్లో తిరగకపోవడం, ప్రజా ప్రతినిధులకు కలిసే అవకాశం ఇవ్వకపోవడం, జగన్ ఏకపక్ష నిర్ణయాలు, ఒంటెత్తు పోకడలే 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం కావడానికి కారణమంటున్నారు. ఎంతసేపూ బటన్ నొక్కితే చాలు...అదే పరిపాలన అనుకునే భావనలో సీఎం జగన్ ఉండిపోయారని, అదే దారుణంగా దెబ్బతీసిందంటున్నారు.

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	125.00
లైవ్ ధర	145.00
విత్ స్కిన్	260.00
స్కిన్ లెస్	270.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	450
విజయనగరం	454
శ్రీకాకుళం	454

గండివానిపాలెంలో గెడ్డ కబ్జా

▸▸ కప్పేసిన రియల్టర్

▸▸ దర్జాగా భవన నిర్మాణం

▸▸ వారం నుంచి ముమ్మరంగా పనులు

▸▸ పట్టించుకోని రెవెన్యూ అధికారులు



గెడ్డను కప్పేసి పిల్లర్లు నిర్మిస్తున్న భవనం

లంకెలపాలెం, జూన్ 6: ప్రభుత్వ భూములను రక్షించాల్సిన రెవెన్యూ అధికారులు పట్టినట్టు వ్యవహరిస్తున్నారు. ఓ రియల్టర్ స్థానిక చోటా నాయకుల అండతో దర్జాగా ప్రధాన గెడ్డను కబ్జా చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా గెడ్డను కప్పేసి కాంక్రీట్ పిల్లర్లు వేసి భవన నిర్మాణ పనులు చేపడుతున్నారు. వారం రోజులుగా తతంగం జరుగుతున్నా రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడలేదు. పరవాడ మండలం పెదముడివాడ రెవెన్యూ పరిధి సర్వే నంబరు 152 ప్రభుత్వ గెడ్డ పోరంబోకు భూమిలో ఈ తతంగం చోటుచేసుకొంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా వున్నాయి.

లంకెలపాలెం-సబ్బవరం ప్రధాన రహదారి నుంచి గండివానిపాలెంకు వెళ్లే రోడ్డుని ఆనుకొని ఓ రియల్టర్ జిరాయితీ భూమిని కొనుగోలు చేశారు. అక్కడ లేఅవుట్ ఏర్పాటు చేసి భవనాలు నిర్మిస్తున్నారు. ఈ భూములకు ఆనుకొని సర్వే నంబరు 152లో ప్రభుత్వ గెడ్డ పోరంబోకు భూములు 1.24 ఎకరాల్లో విస్తరించి ఉన్నాయి. కొండ వాగు నుంచి వచ్చే నీరు ఈ గెడ్డ పారుంది. అయితే ఇటీవల రియాల్టర్ స్థానిక చోటా నాయకుల అండతో దర్జాగా తన స్థలం ముందు ఉన్న గెడ్డను కబ్జా చేశాడు. గెడ్డ లోపల చదును చేసి భవన నిర్మాణ పనులు చేపడుతున్నారు. వారం రోజులుగా పనులు చేపడుతున్నా అటువైపు రెవెన్యూ అధికారుల కన్నెత్తి చూడలేదు. దర్జాగా గెడ్డను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతుండడం పట్ల స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోపోవడం పట్ల స్థానికులు మండిపడుతున్నారు. ఈ వ్యవహారంలో రెవెన్యూ అధికారులకు భారీగా ముడుపులు అందినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధాన గెడ్డను పూడ్చి వేసి నిర్మాణాలు చేపడితే భారీ వర్షాలు వస్తే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే రెవెన్యూ ఉన్నతాధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేకుంటే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని స్థానికులు స్పష్టం చేశారు. కాగా ఇదే విషయమై వీఆర్వో పృథ్వీ వివరణ కోరగా.. గెడ్డ కబ్జా విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. గెడ్డలోని నిర్మాణాలను తొలగిస్తానని 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

ట్రైనీ డీఎస్పీ భవ్యకు సన్మానం



ట్రైనీ డీఎస్పీ భవ్యకు జ్ఞాపికను అందిస్తున్న ఎస్పీ కేవీ మురళీకృష్ణ

అనకాపల్లి రూరల్, జూన్ 6: జిల్లాలో శాంతిభద్రతల్లో శిక్షణ పూర్తి చేసుకుని గ్రేహౌండ్స్‌లో శిక్షణకు వెళుతున్న ట్రైనీ డీఎస్పీ భవ్యకు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆ శాఖ వీడ్కోలు పలికింది. ఈమె 2022లో డీఎస్పీగా ఎంపికయ్యారు. అనంతపూర్‌లో పీటీసీ శిక్షణ పొంది ఫీల్డ్‌లో శిక్షణ పొందేందుకు అనకాపల్లి జిల్లాకు అదే సంవత్సరంలో వచ్చారు. అప్పటినుంచి ఆమె అనకాపల్లి రూరల్ పోలీస్‌స్టేషన్, ఎలమంచిలి పోలీస్‌స్టేషన్‌ల్లో కానిస్టేబుల్ నుంచి ఎస్‌హెచ్‌వో, సీఐ, డీఎస్పీ నిర్వహించే విధుల్లో శిక్షణ పొందారు. ఇందులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులు, 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల బందోబస్తు విధుల్లో అంకితభావం, నిబద్ధతగా పనిచేసి ఎన్నికల్లో విధుల్లో కూడా శిక్షణ పొందారు. ఈమె శాంతిభద్రతల విభాగంలో ప్రాక్టికల్ ట్రైనింగ్ పూర్తి చేసుకుని గ్రేహౌండ్స్ విభాగంలో శిక్షణ పొందేందుకు వెళుతున్న సందర్భంగా ఎస్పీ కేవీ మురళీకృష్ణ సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ విజయబాస్కర్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

అయ్యన్నకు 'బుద్ద' అభినందన



అయ్యన్నపాత్రుడుని సన్మానిస్తున్న అనకాపల్లి నాయకులు

నర్సీపట్నం, జూన్ 6 :
మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు అనకాపల్లి పార్టీ నాయకులతో కలిసి గురువారం ఇక్కడ అయ్యన్నపాత్రుడిని కలిశారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అయ్యన్న ఘన విజయం సాధించడంతో అభినందనలు తెలియజేశారు. గజమాల, పుష్ప కిరీటంతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కోట్ని రామకృష్ణ, పోలిమేర నాయుడు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

'పప్పల'ను మర్యాదపుర్వకంగా కలిసిన సుందరపు



పప్పల చలపతిరావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

రాంబిల్లి, జూన్ 6 : ఎలమంచిలి ఎమ్మెల్యేగా గెలుపొందిన సుందరపు విజయకుమార్ గురువారం మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావును దిమిలిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చలపతిరావును పార్టీ నేతలతో కలిసి విజయకుమార్ సత్కరించారు. ఈ సందర్భంగా సుందరపు మాట్లాడుతూ నియోజకవర్గంలో తన విజయానికి సహకరించిన కూటమి నేతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాంబిల్లి, అచ్యుతాపురం టీడీపీ, జనసేన అధ్యక్షులు విదిన్‌బాబు, భైలపూడి శ్రీరామదాసు, జడ్‌పీటీసీ మాజీ సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పందూరులో ఉపాధి కూలీల ఆందోళన



పందూరులో ఆందోళన చేస్తున్న ఉపాధి కూలీలు

కోటవురట్ల, జూన్ 6 : మండలంలోని పందూరులో గురువారం ఉపాధి కూలీలతో వీఆర్పీ గొడవ పడి ఉపాధి పనులు ఆపేశాడు. ఇందుకు సంబంధించి వీఆర్పీ నిర్లక్ష్య వైఖరిపై సర్పంచ్ జగదీష్, మాజీ సర్పంచ్ నారాయణరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి కూలీలు పనులు సక్రమంగా చేయడం లేదని గురువారం వీఆర్పీ కూలీలకు పని కల్పించకుండా వారితో గొడవ పడి ఆపేశాడు. దీంతో కూలీలు వీఆర్పీకి వ్యతిరేకంగా ఆందోళన చేశారు. వీఆర్పీ పనులు ఆపేసిన విషయాన్ని సర్పంచ్ సీహెచ్.జగదీష్‌కు ఫిర్యాదుచేశారు. దీనిపై స్పందించిన ఆయన వీఆర్పీని ప్రశ్నించగా కూలీలు సక్రమంగా పనిచేయడంలేదని, అందుకే ఆపేశానని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడు. దీంతో సర్పంచ్‌తోపాటు మాజీ సర్పంచ్ నారాయణరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వీఆర్పీ ఉపాధి పనులు నిలిపివేయడంపై ఏపీఓ గంగునాయుడికి ఫిర్యాదుచేశారు. శుక్రవారం నుంచి ఉపాధి పనులు కల్పించకపోతే ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దీనిపై ఏపీఓ స్పందిస్తూ విచారణ చేసి కూలీలకు పనులు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో కూలీలు ఆందోళనను విరమించారు.

నూతన విద్యాబోధనపై టీచర్లకు శిక్షణ



ఉపాధ్యాయులకు నూతన విద్యావిధానంపై శిక్షణ ఇస్తున్న దృశ్యం

కశింకోట, జూన్ 6 : నూతన విద్యాబోధన, పద్ధతులపై ఉపాధ్యాయులకు స్థానిక డీపీఎన్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులు శిక్షణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవో ఎంఎం. పట్నాయక్ మాట్లాడుతూ.. ప్రీ ప్రైమరీ, 1, 2, తరగతుల పిల్లలకు సంపూర్ణ వృద్ధి సాధించేందుకు నూతన విద్యాబోధన పద్ధతులను వివరించారు. పాఠశాలల్లో అమలు చేయాల్సిన మూల్యాంకన విధానాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎంవీ. అప్పారావు, డైట్ లెక్చరర్ మాధవి, ఎంఈవోలు డి.వేణుగోపాలరావు(మునగపాక), చిట్టిబాబు(కశింకోట), కేఎస్ఎన్ మూర్తి, ఆర్పీలు ఉమామహేశ్వరరావు, నానాజీ, దొర, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లతోనే భారీ నష్టం

▸▸ ఆ వ్యవస్థ వల్ల ప్రజలకు, నాయకులకు మధ్య సంబంధాల్లేకుండా పోయాయి

▸▸ పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు దక్కలేదు

▸▸ ఎమ్మెల్యేలకు సీఎం అపాయింట్‌మెంట్ దొరికేదికాదు

▸▸ ఓటమిపై గొంతు విప్పుతున్న వైసీపీ నేతలు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

వైసీపీ నాయకులు ఘోరమైన ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నారు. రూ.2.5 లక్షల కోట్ల విలువైన సంక్షేమ పథకాలు అందుకున్న కోట్లాది మంది అక్కచెల్లెళ్లు, అవ్వతాతల ఓట్లు ఏమైపోయాయో?...అని ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించగా...విశాఖ నాయకులు మాత్రం ఈ ఓటమికి అనేక కారణాలు ఉన్నాయని మనసులో మాట బయట పెడుతున్నారు. ఏనాడూ తమ అభిప్రాయాలు తెలుసుకోలేదని, క్షేత్రస్థాయిలో జరుగుతున్నది చెప్పడానికి యత్నిస్తే...కనీసం కలిసే అవకాశం కూడా సీఎం కోటరీ ఇవ్వలేదని ఎమ్మెల్యే స్థాయి నాయకులే ఆరోపిస్తున్నారు. ఓడిపోయిన నేతలు ఒక్కొక్కరు మీడియా ముందుకువస్తున్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో రెండుసార్లు పోటీ చేసిన ఓడిపోయిన కేకే రాజు నిన్నగాక మొన్న విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి...వలంటీర్ల వ్యవస్థే వైసీపీ కొంప ముంచిందని ఆరోపించారు. దాని వల్ల కార్యకర్తలకు గుర్తింపు లేకుండా పోయిందని విమర్శించారు. నాయకులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండే కార్యకర్తల స్థానంలో వలంటీర్లు రావడం వల్ల జనం ఏ అవసరం వచ్చినా వారి దగ్గరకే వెళ్లారని, దాంతో నాయకులతో సంబంధాలు బలపడలేదన్నారు.

మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విశాఖలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థ వల్ల పార్టీ కార్యకర్తలకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. పార్టీకి పునాదుల్లాంటి కార్యకర్తలు ఈ ఎన్నికల్లో మనస్ఫూర్తిగా పనిచేయలేకపోయారన్నారు. అన్నింటికీ వలంటీర్ల వ్యవస్థపై ఆధారపడడం, వారికే అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ఎంతో నష్టం జరిగిందన్నారు. మూడు రాజధానుల అంశం ప్రస్తావిస్తూ, విశాఖను పరిపాలనా రాజధానిగా చేస్తామని, ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పు దానికి రిఫరెండంగా తీసుకుంటామని చెప్పామన్నారు. ప్రజలు దీనిని హర్షించలేదని అర్థమైందని పరోక్షంగా అంగీకరించారు. ఇది కూడా పార్టీకి పెద్ద నష్టమే కలిగించినదన్నట్టుగా మాట్లాడారు.

చోడవరం నుంచి పోటీ చేసి ఓడిపోయిన కరణం ధర్మశ్రీ చోడవరంలో గురువారం మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థ వల్ల పార్టీకి ఎటువంటి ప్రయోజనం కలగలేదని అసంతృప్తి వ్యక్తంచేశారు. వారు పింఛన్లు పంపిణీకి ఉపయోగపడ్డారు తప్పితే ఇంకేమి చేశారని ప్రశ్నించారు. పార్టీని ఒక ప్రైవేటు కంపెనీలా ఐ ప్యాక్ బృందంతో నడిపించారని, అదే కొంప ముంచిందన్నారు.

తప్పులు జరుగుతున్నాయని చెబితే కొందరు నాయకులు తనను టార్గెట్ చేశారని, క్షేత్రస్థాయిలో జరుగుతున్నది పార్టీ అధినేతకు చెబుదామనుకుంటే సీఎం పేషీ కోటరీ అనుమతి ఇవ్వలేదని ఆరోపించారు. పార్టీలో ఎవరిని కదిలించినా ఈ తరహా ఆవేదనే వ్యక్తమవుతోంది. ఇది జగన్మోహన్‌రెడ్డి చేజేతులా చేసుకున్నదేనని, ఇందులో ఎవరినీ తప్పు పట్టడానికి లేదని అంటున్నారు.

నీట్‌లో గణపర్తి విద్యార్థిని ప్రతిభ



వీరవెంకట శరణ్య

మునగపాక (తుమ్మపాల), జూన్ 6 : నీట్ జాతీయ ప్రవేశ పరీక్షలో మునగపాక మండలం గణపర్తి గ్రామానికి చెందిన గుర్రం వీర వెంకట శరణ్య అద్భుత ప్రతిభను కనబరిచి ఆలిండియాలో 8,412 ర్యాంకు ను సాధించారు. నీట్‌లో 720 మార్కులకుగాను 681 మార్కులు సాధించాడు. శరణ్య తండ్రి శ్రీనివాసరావు చూచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీహెచ్‌ఈవోగా విధులు నిర్వహిస్తుండగా శరణ్య సోదరుడు శ్రీనివాస్‌కుమార్ వైద్యునిగా కొనసాగుతున్నారు. శరణ్యను చూచుకొండ పీహెచ్‌సీ వైద్యులు ఎస్తేరురాణి, వినోద్‌కుమార్, సిబ్బంది, గ్రామస్థులు అభినందించారు.

ప్రజా తీర్పును స్వాగతిస్తున్నాం

▸▸ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి

పరవాడ, జూన్ 6: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామని, వైసీపీ ప్రభుత్వం ప్రజలపై వేసిన భారం, విచ్చలవిడి అవినీతి, అరాచక పాలన పట్ల ప్రజాగ్రహం వ్యక్తమైందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ అన్నారు. గురువారం పరవాడలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఫార్మా కాలుష్య కోరల్లో చిక్కుకున్న తాడి గ్రామం తరలింపు, సింహాచలం దేవస్థానం పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. సింహాద్రి ఎన్టీపీసీ కాలుష్య కోరల్లో చిక్కుకున్న స్వయంభూవరం, సోమునాయుడుపాలెం గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.

నువ్వు పంటకు జీవం పోసిన వర్షాలు



సాగులో ఉన్న నువ్వు పంట

నాతవరం, జూన్ 6 : పది రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలు నువ్వు పంటకు జీవం పోసినట్టైంది. ఏటా ఖరీఫ్ సీజన్‌లో వరిపంట వేసే ముందు రైతులు మే నెలలో పొలాల్లో గెత్తం చల్లి, దుక్కి దున్ని నువ్వుపంట వేస్తుంటారు. దీని ద్వారా వచ్చే ఆదాయాన్ని ఖరీఫ్‌లో వరి పంట పెట్టుబడికి వినియోగిస్తతంటారు. అయితే ఈ ఏడాది భానుడు విజృంభణతో మొక్క దశలో ఉన్న నువ్వు పంట ఎండిపోవడాన్ని చూసి ఆయా రైతులు ఆందోళన చెందారు. ఈ పరిస్థితుల్లో గతవారం రోజులుగా అడపాదడపా వర్షాలు పడుతుండడంతో పంటకు జీవం పోసినట్లైందని చెపుతున్నారు. ప్రస్తుతం ప్రతిచోటా మొక్కులు ఏపుగా పెరగడంతో ఇక దిగుబడికి తిరుగుండదని భావిస్తున్నారు. అయితే వర్షాలు మరీ ఎక్కువైతే పల్లపు ప్రాంతాల్లో వేసిన నువ్వుపంట దెబ్బతినే ప్రమాదం ఉందని అంటున్నారు.

ఎలమంచిలిలో నోటాకు 2,409 ఓట్లు

▸▸ జనసేన, వైసీపీ తర్వాత మూడో స్థానం

▸▸ నాల్గో స్థానంలో కాంగ్రెస్ పార్టీ

ఎలమంచిలి, జూన్ 6 : ఎలమంచిలి నియోజకవర్గంలో నోటాకు 2,409 ఓట్లు వచ్చాయి. ఇక్కడ 10 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా జనసేన అభ్యర్థి సుందరపు విజయకుమార్, వైసీపీ అభ్యర్థి యూవీ.రమణమూర్తి రాజు మధ్యే ప్రధాన పోటీ జరిగింది. వీరిద్దరి తరువాత స్థానంలో నోటాకు రావడం విశేషం. ఈవీఎం ఓట్లతో పాటు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను పరిశీలిస్తే.. సుందరపు విజయకుమార్‌కు ఈవీఎం ఓట్లు 1,08,080, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 1,363 మొత్తం 1,09,443 ఓట్లు లభించాయి. యూవీ.రమణ మూర్తిరాజుకు ఈవీఎం ఓట్లు 59,813 ఓట్లు రాగా, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 674 మొత్తం 60,487 ఓట్లు లభించాయి. నోటాకు ఈవీఎంల ఓట్లు 2,400, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 9 లభించాయి. తనకాల అనంత రామ నరసింగరావు(కాంగ్రెస్)కు 1,822 ఓట్లు , లంబా శ్రీనివాసరావు(బీఎస్‌పీ) 1,414 , బి.అమ్మాజమ్మ(పీపీఐ) 352, అర్జున్‌కుమార్ సుందరపు(నవరంగ్ కాంగ్రెస్ పార్టీ) 1,252, దాడి పూర్ణ చంద్రరావు(జై భారత్ నేషనల్ పార్టీ) 490, బోజా నాగేశ్వరరావు(రిఫార్మ్స్ పార్టీ ఇండియా) 633, ప్రగడ అన్నపూర్ణ(స్వతంత్ర) 450, మొల్లేటి రమేష్(ఇండి) 675 ఓట్లు లభించాయి.

ఎన్ఎంఎంఎస్‌కు ఏఎంఏఏ హైస్కూలు విద్యార్థి ఎంపిక



నాగచైతన్య

కొత్తూరు, జూన్ 6: నేషనల్ మీన్ కమ్ మెరిట్ (ఎన్ఎంఎం) స్కాలర్ షిప్ పరీక్షలో జిల్లా మొదటి స్థానంలో మొల్లి పార్థ నాగ చైతన్య నిలిచాడు. ఈ విద్యార్థి ఏఎంఏఏ హైస్కూలులో చదువుతున్న ఈ విద్యార్థి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో ఎంపికయ్యాడని హైస్కూల్ ప్రిన్సిపాల్ కోరిబిల్లి లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పట్ల హైస్కూల్ కరస్పాండెంట్ శివకుమార్, అధ్యక్షుడు కె. నారాయణరావు, వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కొణతాల లక్ష్మీనారాయణ రావు (పెదబాబు), తమ్మన రఘుబాబు హర్షం తెలిపారు.

మత్స్యకార గ్రామాల్లోనూ కూటమికే ఆధిక్యం

పరవాడ, జూన్ 6: సార్వత్రిక ఎన్నికల్లో మత్స్యకారులు కూటమి అభ్యర్థులకు జైకొట్టారు. ముత్యాలమ్మపాలెం పంచాయతీలో మూడు పోలింగ్ బూత్‌ల పరిధిలో వైసీపీ అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌కు 1,296 ఓట్లు రాగా కూటమి అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబుకు 1,468 ఓట్లు పడ్డాయి. కూటమికి 172 ఓట్లు ఆధిక్యత లభించింది. అలాగే తిక్కవానిపాలెం పంచాయతీ పరిధిలో రెండు పోలింగ్ బూత్‌ల పరిధిలో వైసీపీకి 499 ఓట్లు రాగా కూటమికి 782 ఓట్లు పడ్డాయి. 283 ఓట్లు కూటమికి ఆధిక్యత లభించింది. మొత్తం మీద ఈ రెండు పంచాయతీల్లో కూటమికి 455 ఓట్లు మెజారిటీ వచ్చింది.

రత్నాకర్‌ను సత్కరించిన టీడీపీ నేతలు



రత్నాకర్‌ను సత్కరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

అనకాపల్లి టౌన్, జూన్ 6 : సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్‌ను కశింకోట, అనకాపల్లి మండలాల టీడీపీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేగి దొరబాబు, సత్తిబాబు, నాగరత్నం, బొడ్డపాటి చినరాజారావు, ఇంటి త్రినాథ్, దొడ్డి రమణ, వేగి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మపరిరక్షనే మనందరి లక్ష్యం

ఎస్.రాయవరం, జూన్ 6: హిందూ ధర్మపరిరక్షణే లక్ష్యమని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా మహిళా కన్వీనర్ కలిగట్ల లలిత అన్నారు. తిమ్మాపురం సీతారామస్వామి ఆలయంలో ఫౌండేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో ముత్యా గోవిందరావు, కట్టా వీరబాబు, పిల్లి శ్రీరాములు పాల్గొన్నారు.

భోగలింగేశ్వరస్వామి పాలక మండలి రాజీనామా

అనకాపల్లి టౌన్, జూన్ 6 : స్థానిక గవరపాలెం భోగలింగేశ్వరస్వామి ఆలయ పాలకమండలి సభ్యులు గురువారం తమ పదవులకు రాజీనామా చేశారు. రాజీనామా లేఖను ఆలయ ఈవో కె.ఆదినారాయణకు ఛైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు,సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలు సింగంపల్లి రాజేశ్వరి, మెలిపాక దుర్గ, కొణతాల అప్పాజీ, కాండ్రేగుల రాము, కొణతాల కృష్ణంరాజు, వాసుపల్లి తాతయ్యలు పాల్గొన్నారు.

సబ్బవరంలో జనసేనకు 12,838 ఓట్ల మెజారిటీ

సబ్బవరం, జూన్ 6 : మండలంలోని 24 పంచాయతీలుతో పాటు జీవీఎంసీ పరిధిలో 88వ వార్డులో 66, 67, 68 పోలింగ్ బూతుల్లో జనసేన పార్టీ (1 నుంచి 68 బూతులు) అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబుకు 12,838 ఓట్లు మెజారిటీ వచ్చింది. మండలంలో 59,597 ఓట్లు ఉండగా.. 50,597 ఓట్లు పోలయ్యాయి. అందులో వైసీపీ అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌కు 16,476 ఓట్లు, జనసేన అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబుకు 29,314 ఓట్లు వచ్చాయి. ఇతరులకు 4,573 ఓట్లు వచ్చాయి. సబ్బవరంలో 2004 ఓట్లు, అసకపల్లిలో 926 ఓట్లు, నారపాడులో 711 ఓట్లు, వెదుళ్లనరవలో 681, గుల్లేపల్లి 676, గొటివాడ 643, నంగినారపాడులో 610 ఓట్లు పంచకర్లకు మెజారిటీ వచ్చింది. రావలమ్మపాలెంలో 8వ బూతులో వైసీపీకి 45 ఓట్లు మాత్రమే మెజారిటీ వచ్చింది. మిగతా అన్ని బూతుల్లో గాజుగ్లాసుకు మెజారిటీ వచ్చింది.

టీచర్లకు అందని జీతాలు

... 5వ పేజీ తరువాయి

15వ తేదీ వరకు బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుండేవి. అయితే ఈ నెల నాలుగో తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం జీతాలు, పింఛన్ల గురించి పట్టించుకునేవారు కరువయ్యారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తరువాతే జీతాలు వస్తాయనే ప్రచారం జరుగుతోంది. సాధారణంగా జూన్ నెలలో ఖర్చు అధికంగా ఉంటుంది. పిల్లల ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్ వంటి కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అటువంటిది ఇప్పటివరకూ జీతాలు రాకపోతే పిల్లలను పాఠశాలలు/కళాశాలల్లో ఎలా చేర్పిస్తామని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టీఆర్ అంబేద్కర్ ప్రశ్నించారు. జీతాలు, పింఛన్ల పంపిణీ ఆలస్యం కావడానికి ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. టీచర్లు, ఉద్యోగులు ప్రభుత్వానికి వైసీపీకి వ్యతిరేకంగా ఓటేశారన్న కారణంతో ప్రభుత్వంలో ఉన్నతాధికారులు జీతాల విషయం పట్టించుకోలేదని ఎస్టీయూ అధ్యక్షులు ఈ.పైడిరాజు ఆరోపించారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరేలోగా జీతాలు, పింఛన్లు అందేలా చొరవ తీసుకోవాలని కోరారు.

మండలంలో కూటమి జైత్రయాత్ర

- కూటమికి 35,518, వైసీపీకి 23,556 ఓట్లు
- 24 పంచాయతీల్లో కూటమికి 23, వైసీపీకి రెండు చోట్ల మెజారిటీ,
- కూటమి అభ్యర్థిని వంగలపూడి అనితకు 11,962 ఓట్ల మెజారిటీ



పాయకరావుపేట వ్యూ

పాయకరావుపేట, జూన్ 6: సార్వత్రిక ఎన్నికల్లో పాయకరావుపేట మండలంలో కూటమి అభ్యర్థిని వంగలపూడి అనితకు అత్యధిక మెజారిటీ వచ్చింది.మండలంలోని 24 పంచాయతీల్లో 78,427 మంది ఓటర్లు ఉండగా 62,441 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. కూటమి అభ్యర్థిని అనితకు 35,518 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి కంబాల జోగులుకు 23,556 ఓట్లు దక్కాయి. ఇక.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ బోని తాతారావుకు 610 ఓట్లు, మిగిలిన పార్టీలఅభ్యర్థులకు 2,757 ఓట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థులకు 1,824 ఓట్లు, నోటాకు 933 ఓట్లు పడ్డాయి. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని అనితకు 11,962 ఓట్లు ఆధిక్యం లభించింది. మండలంలోని 24 పంచాయతీల్లోని 22 పంచాయతీల్లో కూటమి అభ్యర్థికి ఆధిక్యత రాగా కందిపూడి, రాజగోపాలపురం గ్రామాల్లో వైసీపీకి స్వల్ప మెజారిటీ సాధించింది. అదేవిధంగా వెంకటనగరంలోని పీఎస్.నం.132లో మాత్రం ఇరు పార్టీలకు 321 చొప్పున ఓట్లు పోలయ్యాయి.

మండలంలో పంచాయతీల వారీగా కూటమి, వైసీపీ అభ్యర్థులకు పోలైన ఓట్లను పరిశీలిస్తే.. నామవరంలో కూటమికి 1,072, వైసీపీకి 668 ఓట్లు పోలవగా.. టీడీపీకి 404 ఓట్ల మెజారిటీ వచ్చింది. సీతారాంపురంలో కూటమికి 580, వైసీపీకి 237 రాగా.. కూటమికి 343 ఓట్ల ఆధిక్యత వచ్చింది. పీఎల్.పురంలో కూటమికి 956, వైసీపీకి 639 రాగా కూటమికి 322 ఓట్ల ఆధిక్యత వచ్చింది. పాయకరావుపేట పట్టణంలో 58 నుంచి 84 వరకు ఉన్న బూతుల్లో కూటమికి 9,237, వైసీపీకి 5,367 ఓట్లు పోలవగా.. కూటమి 3,870 ఓట్ల ఆధిక్యత సాధించింది. అదేవిధంగా అరట్లకోటలో కూటమికి 1,476, వైసీపీకి 823 ఓట్లు రాగా కూటమికి 653 మెజారిటీ, మంగవరంలో కూటమికి 2,007, వైసీపీకి 970 ఓట్లు రాగా.. కూటమికి 1,037 ఓట్ల మెజారిటీ, గుంటపల్లిలో కూటమికి 1,032, వైసీపీకి 675 ఓట్లు రాగా కూటమికి 357 ఓట్ల మెజారిటీ వచ్చింది. గోపాలపట్నంలో కూటమికి 1,272, వైసీపీకి 627 ఓట్లు రాగా.. కూటమికి 666 ఓట్ల మెజారిటీ, సత్యవరంలో కూటమికి 2,337, వైసీపీకి 1,252 ఓట్లు రాగా.. కూటమికి 1,085 ఓట్ల మెజారిటీ, పెదరాంభద్రపురంలో కూటమికి 1,611, వైసీపీకి 1,323 ఓట్లు రాగా.. కూటమికి 288 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఎస్.నర్సాపురంలో కూటమికి 583, వైసీపీకి 472 ఓట్లు రాగా.. కూటమికి 111 ఓట్లు.. పాల్మేరులో కూటమికి 2,395, వైసీపీకి 1,465 ఓట్లు రాగా.. కూటమికి 930 ఓట్ల మెజారిటీ వచ్చింది. కందిపూడిలో కూటమికి 325, వైసీపీకి 359 ఓట్లు రాగా వైసీపీకి 34 ఓట్ల ఆధిక్యత, ఈదటంలో కూటమికి 1,248, వైసీపీకి 816 ఓట్లు రాగా కూటమికి 432 ఓట్ల మెజారిటీ వచ్చింది. పాల్మన్‌పేటలో కూటమికి 1,208, వైసీపీకి 990 ఓట్లు రాగా కూటమికి 318 ఓట్ల మెజారిటీ, కుమారపురంలో కూటమికి 894, వైసీపీకి 826 ఓట్లు రాగా.. కూటమికి 68 ఓట్ల మెజారిటీ వచ్చింది. రాజగోపాలపురంలో కూటమికి 195, వైసీపీకి 419 ఓట్లు రాగా.. వైసీపీకి 224 ఓట్ల మెజారిటీ, శ్రీరాంపురంలో కూటమికి 1,373, వైసీపీకి 1,121 ఓట్లు రాగా.. కూటమికి 252 ఓట్ల మెజారిటీ వచ్చింది. కేశవరంలో కూటమికి 875, వైసీపీకి 656 ఓట్లు రాగా.. కూటమికి 219 ఓట్ల మెజారిటీ వచ్చింది. వెంకటనగరంలో కూటమికి 1,013, వైసీపీకి 880 ఓట్లు రాగా కూటమికి 219 ఓట్ల మెజారిటీ, మాసాహెబ్‌పేటలో కూటమికి 851, వైసీపికి 685 ఓట్లు రాగా.. కూటమికి 166 ఓట్ల మెజారిటీ వచ్చింది. రాజవరంలో కూటమికి 1,105, వైసీపీకి 712 ఓట్లు రాగా.. కూటమికి 393 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఇక పెంటకోటలో కూటమికి 1,872, వైసీపీకి 1,579 ఓట్లు రాగా కూటమికి 293 ఓట్ల మెజారిటీ వచ్చింది.

ఎలమంచిలి మునిసిపాలిటీలో జనసేనకు 8,584 మెజారిటీ

ఒకటి మినహా అన్ని బూత్‌ల్లో జనసేనకు ఆధిక్యత

ఎలమంచిలి, జూన్ 6 : మునిసిపాలిటీలో జనసేన పార్టీ అభ్యర్థి సుందరపు విజయకుమార్‌కు 8,584 ఓట్లు మెజారిటీ లభించింది. మునిసిపాలిటీలో 40వ పోలింగ్ బూత్‌లో 10 ఓట్లు మాత్రమే వైసీపీ అభ్యర్థికి మెజారిటీ రాగా మిగిలిన అన్ని బూత్‌ల్లో సుందరపు ఆధిక్యతను కనబరిచారు. మునిసిపాలిటీలో జనసేన అభ్యర్థి సుందరపు విజయకుమార్‌కు 17,764 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి యూవీ. రమణమూర్తి రాజుకు 9,180 ఓట్లు దక్కాయి. దీంతో సుందరపునకు 8,584 ఓట్లు మెజారిటీ సాధించారు. మునిసిపాలిటీలోని 25 పీఎస్‌లో జనసేనకు 658 ఓట్లు రాగా వైసీపీకి 278 ఓట్లు, 26వ పీఎస్‌లో జనసేనకు 787 ఓట్లు రాగా, వైసీపీకి 221 ఓట్లు వచ్చాయి. 27వ పీఎస్‌లో జనసేనకు 325 ఓట్లు రాగా, వైసీపీకి 231 ఓట్లు, 28వ పీఎస్‌లో జనసేనకు 396 ఓట్లు రాగా, వైసీపీకి 338 ఓట్లు దక్కాయి. 29వ పీఎస్‌లో జనసేనకు 418 ఓట్లు రాగా, వైసీపీకి 282 ఓట్లు, 30వ పీఎస్‌లో జనసేనకు 472 ఓట్లు లభించగా, వైసీపీకి 379 ఓట్లు దక్కాయి. 31వ పీఎస్‌లో జనసేనకు 530 ఓట్లు రాగా, వైసీపీకి 186 ఓట్లు, 32వ పీఎస్‌లో జనసేనకు 509 ఓట్లు రాగా, వైసీపీకి 228 ఓట్లు, 33వ పీఎస్‌లో జనసేనకు 478 ఓట్లు రాగా, 183 ఓట్లు దక్కాయి. 34వ పీఎస్‌లో జనసేనకు 421 ఓట్లు రాగా వైసీపీకి 167 ఓట్లు, 35వ పీఎస్‌లో జనసేనకు 400 ఓట్లు, వైసీపీకి 151 ఓట్లు, 36వ పీఎస్‌లో జనసేనకు 391 ఓట్లు రాగా వైసీపీకి 226 ఓట్లు దక్కాయి. 37వ పీఎస్‌లో జనసేనకు 288 ఓట్లు రాగా వైసీపీకి 177 ఓట్లు, 38వ పీఎస్‌లో జనసేనకు 295 ఓట్లు రాగా, వైసీపీకి 142 ఓట్లు, 39వ పీఎస్‌లో జనసేనకు 479 ఓట్లు రాగా, వైసీపీకి 289 ఓట్లు, 40వ పీఎస్‌లో జనసేనకు 275 ఓట్లు రాగా, వైసీపీకి 285 ఓట్లు లభించాయి. 41వ పీఎస్‌లో జనసేనకు 272 ఓట్లు రాగా, వైసీపీకి 173 ఓట్లు, 42వ పీఎస్‌లో జనసేనకు 472 ఓట్లు రాగా, వైసీపీకి 199 ఓట్లు, 43వ పీఎస్‌లో జనసేనకు 363 ఓట్లు రాగా వైసీపీకి 128 ఓట్లు దక్కాయి. 44వ పీఎస్‌లో జనసేనకు 412 ఓట్లు రాగా వైసీపీకి 116 ఓట్లు, 45వ పీఎస్‌లో జనసేనకు 497 ఓట్లు రాగా, వైసీపీకి 195 ఓట్లు, 46వ పీఎస్‌లో జనసేనకు 327 ఓట్లు రాగా, వైసీపీకి 210 ఓట్లు వచ్చాయి.

47వ పీఎస్‌లో జనసేనకు 337 ఓట్లు రాగా, వైసీపీకి 163 ఓట్లు, 48వ పీఎస్‌లో జనసేనకు 465 ఓట్లు రాగా, వైసీపీకి 158 ఓట్లు, 49వ పీఎస్‌లో జనసేనకు 450 ఓట్లు రాగా, వైసీపీకి 230 ఓట్లు వచ్చాయి. 50వ పీఎస్‌లో జనసేనకు 440 ఓట్లు రాగా, వైసీపీకి 174 ఓట్లు, 51వ పీఎస్‌లో జనసేనకు 403 ఓట్లు రాగా, వైసీపీకి 201 ఓట్లు, 53వ పీఎస్‌లో జనసేనకు 675 ఓట్లు రాగా, వైసీపీకి 300 ఓట్లు లభించాయి.

54వలో జనసేనకు 572 ఓట్లు రాగా, వైసీపీకి 312 ఓట్లు, 55వ పీఎస్‌లో జనసేనకు 639 ఓట్లు లభించగా, వైసీపీకి 382 ఓట్లు, 56వ పీఎస్‌లో జనసేనకు 434 ఓట్లు రాగా, వైసీపీకి 166 లభించాయి. 57వ పీఎస్‌లో జనసేనకు 551 ఓట్లు లభించగా, వైసీపీకి 327 ఓట్లు, 61వ పీఎస్‌లో జనసేనకు 279 ఓట్లు రాగా, వైసీపీకి 212 ఓట్లు, 62వ పీఎస్‌లో జనసేనకు 578 ఓట్లు రాగా, వైసీపీకి 421 ఓట్లు, 63 వ పీఎస్‌లో జనసేనకు 539 ఓట్లు రాగా, వైసీపీకి 506 ఓట్లు లభించాయి. 64వ పీఎస్‌లో జనసేనకు 519 ఓట్లు రాగా, 380 ఓట్లు, 65వ పీఎస్ కట్టుపాలెంలో జనసేనకు 430 ఓట్లు రాగా, వైసీపీకి 252 ఓట్లు, 66 వ పీఎస్‌లో జనసేనకు 421 ఓట్లు రాగా, వైసీపీకి 247 ఓట్లు వచ్చాయి. 67వ పీఎస్‌లో జనసేనకు 436 ఓట్లు లభించగా, వైసీపీకి 204 ఓట్లు లభించాయి.

నక్కపల్లిలో టీడీపీ సంబరాలు



నూకాలమ్మ ఆలయం వద్ద టీడీపీ శ్రేణుల విజయోత్సవ సంబరాలు

నక్కపల్లి, జూన్ 6: మండల కేంద్రంలో గురువారం టీడీపీ శ్రేణులు విజయోత్సవాలు జరుపుకున్నాయి. టీడీపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్, టీడీపీ నేతలు పెంకుల రాజు, మీగడ సత్తిబాబు నేతృత్వంలో నాయకులు నూకాలమ్మ ఆలయం వద్ద సమావేశమయ్యారు. అనంతరం పలు వార్డుల్లో ఇంటింటా తిరుగుతూ కూటమికి అనూహ్య విజయాన్ని అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అడ్డూరి లోవరాజు, పెదిరెడ్డి రమేశ్, అడ్డూరి భూషణ్,అల్లాడ తాతారావు, సన్యాసిరావు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా చలపతిరావు, ప్రగడలకు సత్కారం



ఎలమంచిలిలో పప్పల చలపతిరావును సత్కరిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు, నేతలు

ఎలమంచిలి, జూన్ 6 : రాష్ట్రంలో కూటమి చారిత్రాత్మక విజయం సాధించడంతో స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆనందోత్సాహాలు మిన్నంటాయి. మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావును నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు, నాయకులు ఘనంగా సత్కరించారు. అనంతరం నేతలంతా కలిసి ప్రగడ నాగేశ్వరరావు, పప్పల చలపతిరావులను సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు బొద్దపు రమణ, మజ్జి రామకృష్ణ, పండూరి శ్రీను, కరణం రవి, రమణబాబు, నానేపల్లి సుబ్బయ్యనాయుడు, కోటి, సాగర్ హుస్సేన్ పాల్గొన్నారు.

రాంబిల్లిలో.. రాష్ట్రంలో కూటమి ఎమ్మెల్యేగా సుందరపు విజయకుమార్ సాధించడంతో మండల కేంద్రంలో గురువారం కూటమి శ్రేణులు సంబరాలు జరిపాయి. ఈ సందర్భంగా కూటమి నేతలు టీడీపీ నాయకులు కలిదిండి రఘు, గిరి, లాలం తాతబాబు, రమేష్ రాంబిల్లిలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం నేతలు స్వీట్లు పంచి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే ఎలమంచిలి జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌ను గురువారం జనసేన యువనాయకుడు లాలం చందు, ఆయన సోదరుడు లాలం రమేష్‌నాయుడు తమ అనుచరులతో కలిసి గురువారం అచ్యుతాపురంలోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు పవన్,విజయ్, నాని, కొండలరావు నరేష్‌లు పాల్గొన్నారు.

పోస్టల్ ఓట్లలో కూటమి హవా

... 5వ పేజీ తరువాయి

ఒకేఒక్క పోస్టల్ బ్యాలెట్ ఓటు వచ్చింది.

అసెంబ్లీల పరిధిలో...

- అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం చెల్లిన పోస్టల్ ఓట్లు 2,764 కాగా, ఇందులో జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణకు 1,941, వైసీపీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్‌కు 710, కాంగ్రెస్ అభ్యర్థి గంగాధర్‌కు 54 ఓట్లు వచ్చాయి.
- నర్సీపట్నం నియోజకవర్గంలో మొత్తం 3,015 ఓట్లు పోలవగా, టీడీపీ అభ్యర్థి అయ్యన్నపాత్రుడుకి 1,888 ఓట్లు, వైసీపీ అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేశ్‌కు 1,072, కాంగ్రెస్ అభ్యర్థి రుత్తల శ్రీరామ్మూర్తికి 20 ఓట్లు వచ్చాయి.
- పాయకరావుపేటలో మొత్తం పోలైన పోస్టల్ ఓట్లు 2,140 కాగా టీడీపీ అభ్యర్థి వంగలపూడి అనితకు 1,367, వైసీపీ అభ్యర్థి కంబాల జోగులకు 701, కాంగ్రెస్ అభ్యర్థి బోని తాతారావుకు 28 ఓట్లు మాత్రమే వచ్చాయి.
- ఎలమంచిలిలో మొత్తం 2,116 ఓట్లు చెల్లగా, వాటిలో జనసేన అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్‌కు 1,363, వైసీపీ అభ్యర్థి రమణమూర్తిరాజుకు 674, కాంగ్రెస్ అభ్యర్థి అనంతరామనరసింహరావుకు 43 ఓట్లు వచ్చాయి.
- చోడవరంలో మొత్తం 2,612 ఓట్లు పోలవగా, టీడీపీ అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజుకు 1,780, వైసీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీకి 756, కాంగ్రెస్ జగతా శ్రీనివాసరావుకు 31 ఓట్లు మాత్రమే వచ్చాయి.
- మాడుగులలో మొత్తం ఓట్లు 2,659 బ్యాలెట్ ఓట్లు పోలవగా, అందులో టీడీపీ అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తికి 1,777, వైసీపీ ఈర్లె అనురాధకు 825, కాంగ్రెస్ అభ్యర్థి బొడ్డు శ్రీనివాసకు 24 ఓట్లు వచ్చాయి.

నోటా కంటే తక్కువ ఓట్లు

జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ చేసిన కూటమి, వైసీపీ అభ్యర్థులు మినహా మిగిలిన అభ్యర్థులకు నోటా కంటే తక్కువ ఓట్లు పోలయ్యాయి. జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు వుంటే నర్సీపట్నం, చోడవరం, మాడుగుల, పాయకరావుపేటల్లో కూటమి టీడీపీ అభ్యర్థులు,అనకాపల్లి, ఎలమంచిలి స్థానాల్లో జనసేన అభ్యర్థులు విజయం సొంతం చేసుకున్నారు. ఆరు నియోజకవర్గాల నుంచి పోటీలో వున్న 54 మంది కూటమి, వైసీపీ అభ్యర్థుల్లో 12 మంది మినహా మిగిలిన 42 మందికి నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయి.

పలువురు అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంతు

జిల్లాలో పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల పరిధిలో పోటీ చేసిన అభ్యర్థుల్లో పలువురు డిపాజిట్‌లు కోల్పోయారు. ఓట్ల వివరాలను పరిశీలిస్తే 42 మంది ఎమ్మెల్యే అభ్యర్థులకు, అనకాపల్లి పార్లమెంట్ నుంచి పోటీ చేసిన 15 మందిలో బీజేపీ, వైసీపీ అభ్యర్థులకు తప్ప మిగిలిన 13 మందికి డిపాజిట్లు గల్లంతయ్యాయి. డిపాజిట్లు కోల్పోయిన ఎంపీ అభ్యర్థుల్లో పాలక శ్రీరామ్మూర్తి, వేగి వెంటేశ్, నమ్మి అప్పలరాజు, ఆడారి శరత్‌చంద్ర, వడ్డమూర్తి కృష్ణస్వరూప్, కర్రి విజయలక్ష్మి, తుమ్మగుంట అప్పలనాయుడు, గార సూర్యారావు, జన్నూరి శ్రీనివాస్, డాక్టర్ తుమ్మపాల హరిశంకర్, పెట్ల నాగేశ్వరరావు, సిద్ధా లోవరాజు, వంకాయల రామచంద్రరావులు ఉన్నారు.

మూడో స్థానంలో నోటా

అనకాపల్లి లోక్‌సభ, ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నోటాకు వచ్చిన ఓట్లు మూడో స్థానంలో ఉండడం చర్చనీయాంశంగా మారింది. అనకాపల్లి లోక్‌సభ బరిలో వున్న బీజేపీ అభ్యర్థి సీఎం రమేశ్‌కు 58.66 శాతం, వైసీపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకు 35.84 శాతం ఓట్లు వచ్చాయి. మిగిలిన 13 మంది అభ్యర్థులకంటే ఎక్కువ ఓట్లు 1.98 శాతం నోటాకు నమోదయ్యాయి. టీడీపీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తికి 55.6 శాతం, ఈర్లె అనురాధకు 38.64 శాతం ఓట్లు వచ్చాయి. నోటాకు 2.46 శాతం ఓట్లు రాగా, దాని కంటే మిగిలిన ఏడుగురు అభ్యర్థులకు తక్కువ ఓట్లు వచ్చాయి. అనకాపల్లిలో పోటీ చేసిన 12 మందిలో జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణకు 66.53 శాతం, వైసీపీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్‌కు 28.57 శాతం ఓట్లు పోలయ్యాయి. నోటాకు 1.07 శాతం ఓట్లు రాగా, దాని కంటే మిగిలిన పది మందికి తక్కువ ఓట్లు పోలయ్యాయి. ఎలమంచిలిలో పోటీ చేసిన 10 మందిలో జనసేన అభ్యర్థి సుందరపు విజయకుమార్‌కు 61 శాతం, వైసీపీ అభ్యర్థి యూవీ రమణమూర్తి రాజుకు 31.71 శాతం ఓట్లు వచ్చాయి. నోటాకు 1.34 శాతం రాగా, దాని కంటే మిగిలిన 8 మందికి తక్కువ ఓట్లు పోలయ్యాయి. నర్సీపట్నం నియోజకవర్గంలో 8 మంది పోటీ చేస్తే వారిలో టీడీపీ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడుకు 54.6 శాతం, వైసీపీ అభ్యర్థి పెట్ల ఉమాశంకర్‌గణేశ్‌కు 41.11 శాతం ఓట్లు వచ్చాయి.

నోటాకు 2.09 శాతం రాగా, మిగిలిన ఆరుగురికి దాని కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. పాయకరావుపేట నియోజకవర్గంలో 9 మంది అభ్యర్థుల్లో టీడీపీ అభ్యర్థి వంగలపూడి అనితకు 57.86 శాతం, వైసీపీ అభ్యర్థి కంబాల జోగులుకు 36.78 శాతం ఓట్లు వచ్చాయి. నోటాకు 1.98 శాతం ఓట్లు రాగా, మిగిలిన ఏడుగురు అభ్యర్థులకు దాని కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. చోడవరం అసెంబ్లీ పరిధిలో పోటీ చేసిన ఆరుగురు అభ్యర్థుల్లో టీడీపీ అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజుకు 59.03 శాతం, వైసీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీకి 36.32 శాతం ఓట్లు పోలయ్యాయి. నోటాకు 2.07 శాతం ఓట్లు రాగా, దాని కంటే మిగిలిన నలుగురు అభ్యర్థులకు తక్కువ ఓట్లు వచ్చాయి.

దొడ్డిదారి బదిలీలకు బ్రేక్

... 5వ పేజీ తరువాయి

ఇంటికి టీచర్లు భారీగా క్యూకట్టేవారు. నగర పరిసరాల్లో పోస్టింగ్ కోసం అడిగినంత ఇచ్చేవారు. కొందరు నగర పరిసరాల్లో ఒక స్కూలు నుంచి మరో స్కూలుకు బదిలీ కోసం రూ.లక్షలు పోశారు. విశాఖ పరిసరాల్లో పోస్టింగ్ కోసం పోటీ పెరగడంతో రేటు పెంచేసి కొందరి వద్ద ఆరు లక్షల నుంచి ఎనిమిది లక్షల రూపాయల వరకూ తీసుకున్నారు.

ప్రభుత్వ పెద్దలు నగర పరిసరాలు, శివారు ప్రాంతాల్లో ఖాళీలు లేకపోయినా భవిష్యత్తులో ఏర్పడే ఖాళీలను ముందుగానే గుర్తించి అక్కడకు పోస్టింగ్స్ ఇచ్చారు. ఈ మేరకు ఈ ఏడాది ఫిబ్రవరి 21 నుంచి బదిలీ ప్రొసీడింగ్స్ ఇవ్వడం ప్రారంభించారు. బదిలీ ఉత్తర్వులు ఇస్తున్నామని, అయితే ప్రతి నెలలో ఏర్పడే ఖాళీలను పరిగణనలోకి తీసుకుని జూన్, జూలై, ఆగస్టు నెల వరకు విధుల్లో చేరడానికి అనుమతి ఇస్తున్నామని, ఆ మేరకు డీఈవో చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. విచిత్రం ఏమిటంటే...ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత కూడా రెండు ప్రొసీడింగ్స్ ఇచ్చారంటే ఎంతకు బరితెగించారో అర్థం చేసుకోవచ్చు. ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ 12 వరకు మొత్తం ఎనిమిది ప్రొసీడింగ్స్ మేరకు ఉమ్మడి జిల్లాలో 82 మంది టీచర్లను దొడ్డిదారిన బదిలీ చేశారు. ఉత్తర్వులు వచ్చినా నగర పరిసరాల్లో ఖాళీలు లేకపోవడంతో పలువురు డీఈవో కార్యాలయం చుట్టూ తిరిగారు. అందులో 13 మంది మాత్రం తమకున్న పలుకుబడి ఉపయోగించి ప్రతినెలా ఏర్పడే ఖాళీల్లో నియమితులయ్యారు. ఇంకా 69 మంది మిగిలిపోయారు. ఈలోగా ఎన్నికల ప్రక్రియ ఊపందుకోవడం, పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో టీచర్లకు పోస్టింగ్స్ ఇవ్వలేదు. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయి తెలుగుదేశం అధికారంలోకి రావడంతో అక్రమ బదిలీలను రద్దు చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో ఆ 69 మంది టీచర్లు షాక్‌కు గురయ్యారు. బదిలీల కోసం ఇచ్చి సొమ్ములు పోయినట్టేనని ఒక టీచర్ ఆవేదన వ్యక్తంచేశారు.

పంచకర్లకు అభినందనల వెల్లువ



పంచకర్లకు అభినందనలు తెలియజేస్తున్న కూటమి నేతలు

పరవాడ, జూన్ 6 : పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు ఈ. బోనంగి పంచాయతీ కూటమి నాయకులు గురువారం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొద్దపు శ్రీనివాసకాసులు, ఉపసర్పంచ్ మేడిశెట్టి వెంకటరావు, బుగిడి రామగోవిందరావు, బొద్దపు అర్జున నరసింగరావు, రాయి నీలబాబు, బొండా తారక రమేష్‌కుమార్, బొద్దపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవం

తుమ్మపాల, జూన్ 6 : మండలంలోని మార్టూరు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ 13వ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. విగ్రహ దాత, జడ్పీటీసీ మాజీ సభ్యుడు పొల్నాటి అప్పారావు దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కొండలరావు, చంద్రావతి, కోటి, బ్రహ్మాజీ, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలి

తుమ్మపాల,జూన్ 6: అనకాపల్లి జీవీఎంసీ పరిధిలోని ప్రభుత్వ స్థలాల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణను సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పీఎస్ అజయ్‌కుమార్ ఒక ప్రకటనలో కోరారు. తొలుత జోనల్ కమిషనర్ కార్యాలయాన్ని ప్రక్షాళన చేయాలని కోరారు. కొంతమంది సిబ్బంది కబ్జాదారులకు మద్దతునిస్తూ కోర్టులను సైతం తప్పుదోవ పట్టించే స్థితికి దిగజారిపోవడం దారుణమన్నారు. ప్రధానంగా పట్టణంలోని గాంధీనగరం మిరియాలకాలనీలో వైసీపీ నాయకుడు కబ్జా చేసిన ఎల్ఐజీ ప్లాట్‌ల స్థలాలను కబ్జా చేసి భారీ భవంతులు నిర్మిస్తుండగా పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తక్షణమే పనులను నిలుపుదల చేసి విచారణ చేపట్టాలని కోరారు.

ఘనంగా నేస్తాలమ్మ, కొత్తమ్మతల్లి అమ్మవార్ల జాతరలు

ఎస్.రాయవరం, జూన్ 6: మండలంలోని వెంకటాపురం, వమ్మవరం గ్రామాల్లో కొత్తమ్మతల్లి, నేస్తాలమ్మ అమ్మవార్ల జాతరలను గురువారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వెంకటాపురంలో కొత్తమ్మతల్లి అమ్మవారికి పెద్ద సంఖ్యలో భక్తులు పూజలు చేశారు. అలాగే వమ్మవరంలో నేస్తాలమ్మ అమ్మవారికి భక్తులు ప్రత్యేక కుంకుమ పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

'సుందరపు'నకు అభినందనల వెల్లువ



విజయకుమార్‌ని అభినందిస్తున్న కూటమి శేణులు

అచ్యుతాపురం, జూన్ 6: ఎలమంచిలి ఎమ్మెల్యేగా విజయం సాధించిన సుందరపు విజయకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానులు పోటెత్తారు. ఐదో తేదీ ఉదయం నుంచి అచ్యుతాపురం జనసేన కార్యాలయానికి వందల సంఖ్యలో అభిమానులు, నాయకులు పుష్పగుచ్ఛాలతో వచ్చి సుందరపు విజయకుమార్‌ను అభినందించడం గురువారం సాయంత్రం వరకు కొనసాగింది. సాయంత్రం ఆయన విశాఖపట్నం వెళ్లారు.

డ్రాపవుట్స్ నిర్మూలనకు ప్రయత్నం: ఎంఈఓ

అచ్యుతాపురం, జూన్ 6: మండలంలో డ్రాపవుట్స్ ఉండకూడదన్న ఉద్దేశంలో ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నామని ఎంఈఓ దేవరాయలు అన్నారు. గురువారం ఆయన అచ్యుతాపురంలో ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో తాము సర్వే జరిపి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తామన్నారు. దీనికోసం ఉపాధ్యాయులు ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారన్నారు.

ఖాజీపాలెంలో ఉపాధి పనులు కొనసాగించాలి

అచ్యుతాపురం, జూన్ 6: మండలంలోని ఖాజీపాలెంలో ఉపాధి హామీ పనులు కొనసాగించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రొంగలి రాము డిమాండ్ చేశారు. ఇక్కడ పనులను అధికారులు కొన్ని రోజులుగా నిలిపివేశారు. ఈ పనులను వెంటనే కొనసాగించాలని, అలాగే ఇంతవరకు పనిచేసిన దానికి కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు.

నేడు పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎలమంచిలి, జూన్ 6 : పట్టణంలో 33/11 కేవీ విద్యుత్ లైన్ల నిర్వహణ నిమిత్తం శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మునిసిపాలిటీలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ శాఖ ఏఈ ఆపరేషన్స్ తెలిపారు. మునిసిపాలిటీలోని కొత్తపేట, మిలటరీ కాలనీ, యానాద్రి కాలనీ, స్టేషన్ రోడ్డు, మధురానగర్, నాగేంద్ర కాలనీ, కోర్టుపేట, భవనం వీధి, గాంధీనగర్, ద్వారకానగర్, నెహ్రూనగర్, శేషుగెడ్డ శివాలయం వీధి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామన్నారు.

చురుకుగా పూడికతీత పనులు

- 'ఆంధ్రజ్యోతి' ఎఫెక్టు



పాతపోస్టాఫీస్ వీధిలో పూడిక తీస్తున్న పంచాయతీ సిబ్బంది

సబ్బవరం, జూన్ 6: మండల కేంద్రంలోని సబ్బవరం, పాతపోస్టాఫీసు వీధి, చోడవరం రోడ్డులో మూడు రోజులుగా మురుగు కాలువల పూడికతీత పనులు చురుగా సాగుతున్నాయి. ఈనెల 2న 'ఆంధ్రజ్యోతి'లో 'వర్షం వస్తే.. రోడ్డంతా బురదే' శీర్షికన ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి మూర్తిబాబు స్పందించారు. కాలువల్లోని పూడికను దగ్గరుండి తీయిస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దేడ్డం ప్రసాదరావు, వార్డు మెంబరు కొల్లి కృష్ణ తదితరులు ఉన్నారు.

చంద్ర రాజేశ్వరరావు ఆశయాల కోసం పోరాడాలి

తుమ్మపాల, జూన్ 6: సీపీఐ అగ్రనేత దివంగత చంద్ర రాజేశ్వరరావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు కోరారు. సీపీఐ కార్యాలయంలో చంద్ర రాజేశ్వరరావు 110వ జయంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ నేతలు రెడ్డిపల్లి అప్పలరాజు, సత్యనారాయణ, సత్తిబాబు, పోతురాజు పాల్గొన్నారు.

నారా లోకేశ్‌ను కలిసిన కోట్ని బాలాజీ

తుమ్మపాల, జూన్ 6 : టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేశ్‌ను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. కూటమి విజయానికి పార్టీ శ్రేణులు శ్రమించిన అంశాలను లోకేశ్‌కు వివరించారు.

అంటువ్యాధులపై అవగాహన సదస్సు



ఆరోగ్య సూత్రాలను వివరిస్తున్న వైద్య సిబ్బంది

కృష్ణాదేవిపేట, జూన్ 6 : చోద్యం విలేజ్ క్లినిక్ పరిధిలో మలేరియా మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సదరు గ్రామాల్లో గురువారం మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వాటిపై అవగాహన ర్యాలీ జరిపారు. వైద్యాధికారి డాక్టర్ శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ రానున్నది వర్షా కాలమని, ప్రజలంతా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి పలువురికి పరీక్షలు జరిపి, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్త పాల్గొన్నారు.

గొలుగొండ మండలంలో భారీ వర్షం



ఏఎల్‌పురం బీసీ కాలనీలో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

కృష్ణాదేవిపేట, జూన్ 6 : గొలుగొండ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ తీవ్రత కొనసాగింది. ఆ తరువాత ఆకాశం మేఘావృతమై ఈదురు గాలులతో కుండపోతగా పడింది. దీంతో ఏఎల్‌పురం, కొంగశింగి, సిహెచ్.నాగాపురం, లింగంపేట, పాతకృష్ణాదేవిపేట తదితర గ్రామాల్లో ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయింది. ఏఎల్‌పురంలో వర్షపు నీరు బయటకు పోయే మార్గం లేక గొల్లవీధి, వినాయక వీధి, బీసీకాలనీ తదితర ప్రాంతాల్లో మురుగుతో కలిసి సీసీ రోడ్డుపై ప్రవహించింది. అలాగే కృష్ణాదేవిపేట -కొంగసింగి రహదారిపై, కృష్ణాదేవిపేట ఆర్టీసీ బస్ స్టేషన్‌లో వర్షపు నీరు చెరువును తలపించింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

కళాకారుడికి ఆర్థిక సాయం

రావికమతం, జూన్ 6 : ఆంజనేయస్వామి ఉత్సవంలో గాయపడిన కళాకారుడికి తట్టబంద సర్పంచ్ గోకివాడ రమణ, ఎల్ఎన్ పురం గ్రామస్థులు గురువారం రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈనెల 1న తట్టబంద పంచాయతీ శివారు ఎల్ఎన్‌పురంలో జరిగిన ఆంజనేయస్వామి ఉత్సవంలో పాల్గొన్న అల్లు నాగేశ్వరరావు గాయపడిన విషయం తెలిసిందే. దీంతో తట్టబంద సర్పంచ్ రమణతో పాటు గ్రామస్థులు విరాళాలు వేసుకుని అందజేశారు.

స్టేడియం, ట్యాంక్ బండ్ అభివృద్ధికి కృషి

» వాకర్స్ క్లబ్ సభ్యుల సత్కార సభలో అయ్యన్న



అయ్యన్నపాత్రుడుని సన్మానిస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు

నర్సీపట్నం, జూన్ 6 : పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం, ఏరియా ఆస్పత్రి, ట్యాంక్ బండ్ అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ మంత్రి, సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. స్థానిక వాకర్స్ క్లబ్ సభ్యులు గురువారం ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రాధాన్యతా క్రమంలో నర్సీపట్నంలో అభివృద్ధి పనులు చేపడతానన్నారు. సీఎస్ఆర్ నిధులతో శ్మశాన వాటికలను అభివృద్ధి చేసేందుకు పారిశ్రామిక వేత్తలతో మాట్లాడానని చెప్పారు. విద్య, వైద్యం, రహదార్లపై ఎక్కువ దృష్టి పెడతానని స్పష్టం చేశారు. వాకర్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి అడిగర్ల వరహాలనాయుడు, ఎం.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ నిషేధం, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడతామని, తమ సహకారం అందించాలని వారు అయ్యన్నను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కామిరెడ్డి సత్యనారాయణ, జాయింగ్ సెక్రటరీలు కుప్పిలి మురళి, చక్రధరుడు, విశ్రాంత ఎంఈవో జేఎస్ఎస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా అయ్యన్నపాత్రుడు పేరు గెజిట్ ప్రదర్శన

నర్సీపట్నం, జూన్ 6 : ఎమ్మెల్యేగా చింతకాయల అయ్యన్నపాత్రుడు పేరు ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్‌ను నర్సీపట్నం రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో హెచ్‌వీ జయరాం గురువారం ప్రదర్శించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలోని నోటీస్ బోర్డులో గెజిట్ పత్రాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 16 నుంచి మొదలైన ఎన్నికల ప్రక్రియ, కోడ్ గురువారంతో ముగిసిందన్నారు. ఈనెల నాలుగో తేదీన కౌంటింగ్ రోజు అయ్యన్నపాత్రుడు ఎమ్మెల్యేగా గెలుపొందినట్టు సర్టిఫికేట్ ఇచ్చామన్నారు. తాజాగా గెజిట్-29 నోటిఫికేషన్ ప్రదర్శించడం జరిగిందని వివరించారు.

పాలీసెట్ ర్యాంకు పొందినవారి సర్టిఫికెట్ల పరిశీలన

» నేటి నుంచి వెబ్ ఆప్షన్లు

నర్సీపట్నం, జూన్ 6 : పాలీసెట్‌లో ర్యాంకులు పొందిన వారి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ గురువారంతో ముగిసింది. ఇక్కడి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలీసెట్‌లో 1,08,001 ర్యాంక్ నుంచి చివరి ర్యాంక్ వరకు ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేశామని, 85 మంది విద్యార్థులు హాజరయ్యారని ప్రిన్సిపాల్ రామచంద్రరావు తెలిపారు. శుక్రవారం నుంచి పదో తేదీ వరకు వెబ్ ఆప్షన్ ప్రక్రియ ఉంటుందన్నారు. 11వ తేదీన ఆప్షన్లను మార్చుకోవడానికి అవకాశం ఉందని ఆయన వివరించారు.

దొడ్డిదారి బదిలీలకు బ్రేక్

... 5వ పేజీ తరువాయి

ఇంటికి టీచర్లు భారీగా క్యూకట్టేవారు. నగర పరిసరాల్లో పోస్టింగ్ కోసం అడిగినంత ఇచ్చేవారు. కొందరు నగర పరిసరాల్లో ఒక స్కూలు నుంచి మరో స్కూలుకు బదిలీ కోసం రూ.లక్షలు పోశారు. విశాఖ పరిసరాల్లో పోస్టింగ్ కోసం పోటీ పెరగడంతో రేటు పెంచేసి కొందరి వద్ద ఆరు లక్షల నుంచి ఎనిమిది లక్షల రూపాయల వరకూ తీసుకున్నారు.

ప్రభుత్వ పెద్దలు నగర పరిసరాలు, శివారు ప్రాంతాల్లో ఖాళీలు లేకపోయినా భవిష్యత్తులో ఏర్పడే ఖాళీలను ముందుగానే గుర్తించి అక్కడకు పోస్టింగ్స్ ఇచ్చారు. ఈ మేరకు ఈ ఏడాది ఫిబ్రవరి 21 నుంచి బదిలీ ప్రొసీడింగ్స్ ఇవ్వడం ప్రారంభించారు. బదిలీ ఉత్తర్వులు ఇస్తున్నామని, అయితే ప్రతి నెలలో ఏర్పడే ఖాళీలను పరిగణనలోకి తీసుకుని జూన్, జూలై, ఆగస్టు నెల వరకు విధుల్లో చేరడానికి అనుమతి ఇస్తున్నామని, ఆ మేరకు డీఈవో చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. విచిత్రం ఏమిటంటే...ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత కూడా రెండు ప్రొసీడింగ్స్ ఇచ్చారంటే ఎంతకు బరితెగించారో అర్థం చేసుకోవచ్చు. ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ 12 వరకు మొత్తం ఎనిమిది ప్రొసీడింగ్స్ మేరకు ఉమ్మడి జిల్లాలో 82 మంది టీచర్లను దొడ్డిదారిన బదిలీ చేశారు.

ఉత్తర్వులు వచ్చినా నగర పరిసరాల్లో ఖాళీలు లేకపోవడంతో పలువురు డీఈవో కార్యాలయం చుట్టూ తిరిగారు. అందులో 13 మంది మాత్రం తమకున్న పలుకుబడి ఉపయోగించి ప్రతినెలా ఏర్పడే ఖాళీల్లో నియమితులయ్యారు. ఇంకా 69 మంది మిగిలిపోయారు. ఈలోగా ఎన్నికల ప్రక్రియ ఊపందుకోవడం, పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో టీచర్లకు పోస్టింగ్స్ ఇవ్వలేదు. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయి తెలుగుదేశం అధికారంలోకి రావడంతో అక్రమ బదిలీలను రద్దు చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో ఆ 69 మంది టీచర్లు షాక్‌కు గురయ్యారు. బదిలీల కోసం ఇచ్చి సొమ్ములు పోయినట్టేనని ఒక టీచర్ ఆవేదన వ్యక్తంచేశారు.

పోస్టల్ ఓట్లలో కూటమి హవా

... 5వ పేజీ తరువాయి

ఒకేఒక్క పోస్టల్ బ్యాలెట్ ఓటు వచ్చింది.

అసెంబ్లీల పరిధిలో...

- అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం చెల్లిన పోస్టల్ ఓట్లు 2,764 కాగా, ఇందులో జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణకు 1,941, వైసీపీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్‌కు 710, కాంగ్రెస్ అభ్యర్థి ఐఆర్ గంగాధర్‌కు 54 ఓట్లు వచ్చాయి.
- నర్సీపట్నం నియోజకవర్గంలో మొత్తం 3,015 ఓట్లు పోలవగా, టీడీపీ అభ్యర్థి అయ్యన్నపాత్రుడుకి 1,888 ఓట్లు, వైసీపీ అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేశ్‌కు 1,072, కాంగ్రెస్ అభ్యర్థి రుత్తల శ్రీరామ్మూర్తికి 20 ఓట్లు వచ్చాయి.
- పాయకరావుపేటలో మొత్తం పోలైన పోస్టల్ ఓట్లు 2,140 కాగా టీడీపీ అభ్యర్థి వంగలపూడి అనితకు 1,367, వైసీపీ అభ్యర్థి కంబాల జోగులకు 701, కాంగ్రెస్ అభ్యర్థి బోని తాతారావుకు 28 ఓట్లు మాత్రమే వచ్చాయి.
- ఎలమంచిలిలో మొత్తం 2,116 ఓట్లు చెల్లగా, వాటిలో జనసేన అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్‌కు 1,363, వైసీపీ అభ్యర్థి రమణమూర్తిరాజుకు 674, కాంగ్రెస్ అభ్యర్థి అనంతరామనరసింహరావుకు 43 ఓట్లు వచ్చాయి.
- చోడవరంలో మొత్తం 2,612 ఓట్లు పోలవగా, టీడీపీ అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజుకు 1,780, వైసీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీకి 756, కాంగ్రెస్ జగతా శ్రీనివాసరావుకు 31 ఓట్లు మాత్రమే వచ్చాయి.
- మాడుగులలో మొత్తం ఓట్లు 2,659 బ్యాలెట్ ఓట్లు పోలవగా, అందులో టీడీపీ అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తికి 1,777, వైసీపీ ఈర్లె అనురాధకు 825, కాంగ్రెస్ అభ్యర్థి బొడ్డు శ్రీనివాసకు 24 ఓట్లు వచ్చాయి.

నోటా కంటే తక్కువ ఓట్లు

జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల్లో పోటీ చేసిన కూటమి, వైసీపీ అభ్యర్థులు మినహా మిగిలిన అభ్యర్థులకు నోటా కంటే తక్కువ ఓట్లు పోలయ్యాయి. జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు వుంటే నర్సీపట్నం, చోడవరం, మాడుగుల, పాయకరావుపేటల్లో కూటమి టీడీపీ అభ్యర్థులు, అనకాపల్లి, ఎలమంచిలి స్థానాల్లో కూటమి జనసేన అభ్యర్థులు విజయం సొంతం చేసుకున్నారు. ఆరు స్థానాల్లోనూ వైసీపీ అభ్యర్థులు ఘోర పరాజయం పాలయ్యారు. ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీలో వున్న 54 మంది కూటమి, వైసీపీ అభ్యర్థుల్లో 12 మంది మినహా మిగిలిన 42 మందికి నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయి.

మూడో స్థానంలో నోటా

అనకాపల్లి లోక్‌సభ, ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నోటాకు వచ్చిన ఓట్లు మూడో స్థానంలో ఉండడం చర్చనీయాంశంగా మారింది. అనకాపల్లి లోక్‌సభ బరిలో వున్న బీజేపీ అభ్యర్థి సీఎం రమేశ్‌కు 58.66 శాతం, వైసీపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకు 35.84 శాతం ఓట్లు వచ్చాయి. మిగిలిన 13 మంది అభ్యర్థుల కంటే ఎక్కువ ఓట్లు 1.98 శాతం నోటాకు నమోదయ్యాయి. టీడీపీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తికి 55.6 శాతం, ఈర్లె అనురాధకు 38.64 శాతం ఓట్లు వచ్చాయి. నోటాకు 2.46 శాతం ఓట్లు రాగా, దాని కంటే మిగిలిన ఏడుగురు అభ్యర్థులకు తక్కువ ఓట్లు వచ్చాయి. అనకాపల్లిలో పోటీ చేసిన 12 మందిలో జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణకు 66.53 శాతం, వైసీపీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్‌కు 28.57 శాతం ఓట్లు పోలయ్యాయి. నోటాకు 1.07 శాతం ఓట్లు రాగా, దాని కంటే మిగిలిన పది మందికి తక్కువ ఓట్లు పోలయ్యాయి. ఎలమంచిలి నియోజకవర్గంలో పోటీ చేసిన 10 మందిలో జనసేన అభ్యర్థి సుందరపు విజయకుమార్‌కు 61 శాతం, వైసీపీ అభ్యర్థి యూవీ రమణమూర్తి రాజుకు 31.71 శాతం ఓట్లు వచ్చాయి. నోటాకు 1.34 శాతం రాగా, దాని కంటే మిగిలిన 8 మందికి తక్కువ ఓట్లు పోలయ్యాయి. నర్సీపట్నం నియోజకవర్గంలో 8 మంది పోటీ చేస్తే వారిలో టీడీపీ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడుకు 54.6 శాతం, వైసీపీ అభ్యర్థి పెట్ల ఉమాశంకర్‌గణేశ్‌కు 41.11 శాతం ఓట్లు వచ్చాయి. నోటాకు 2.09 శాతం రాగా, మిగిలిన ఆరుగురికి దాని కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. పాయకరావుపేట నియోజకవర్గంలో 9 మంది అభ్యర్థుల్లో టీడీపీ అభ్యర్థి వంగలపూడి అనితకు 57.86 శాతం, వైసీపీ అభ్యర్థి కంబాల జోగులుకు 36.78 శాతం ఓట్లు వచ్చాయి. నోటాకు 1.98 శాతం ఓట్లు రాగా, మిగిలిన ఏడుగురు అభ్యర్థులకు దాని కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. చోడవరం అసెంబ్లీ పరిధిలో పోటీ చేసిన ఆరుగురు అభ్యర్థుల్లో టీడీపీ అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజుకు 59.03 శాతం, వైసీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీకి 36.32 శాతం ఓట్లు పోలయ్యాయి. నోటాకు 2.07 శాతం ఓట్లు రాగా, దాని కంటే మిగిలిన నలుగురు అభ్యర్థులకు తక్కువ ఓట్లు వచ్చాయి.

పలువురు అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంతు

జిల్లాలో పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల పరిధిలో పోటీ చేసిన అభ్యర్థుల్లో పలువురు డిపాజిట్‌లు కోల్పోయారు. ఓట్ల వివరాలను పరిశీలిస్తే 42 మంది ఎమ్మెల్యే అభ్యర్థులకు, అనకాపల్లి పార్లమెంట్ నుంచి పోటీ చేసిన 15 మందిలో బీజేపీ, వైసీపీ అభ్యర్థులకు తప్ప మిగిలిన 13 మందికి డిపాజిట్లు గల్లంతయ్యాయి. డిపాజిట్లు కోల్పోయిన ఎంపీ అభ్యర్థుల్లో పాలక శ్రీరామ్మూర్తి, వేగి వెంకటేశ్, నమ్మి అప్పలరాజు, ఆడారి శరత్‌చంద్ర, వడ్డమూర్తి కృష్ణస్వరూప్, కర్రి విజయలక్ష్మి, తుమ్మగుంట అప్పలనాయుడు, గార సూర్యారావు, జన్నూరి శ్రీనివాస్, డాక్టర్ తుమ్మపాల హరిశంకర్, పెట్ల నాగేశ్వరరావు, సిద్ధా లోవరాజు, వంకాయల రామచంద్రరావులు ఉన్నారు



ఆటో బోల్తా పడి ఒకరికి గాయాలు

బుచ్చెయ్యపేట, జూన్ 6 : బీఎస్ రోడ్డులో ఐరెన్ లోడ్‌తో వెళుతున్న ఆటో వంతెన వద్ద గుంతలో పడి బోల్తా పడింది. వంతెనకు ఇరువైపులా రోడ్డు పాడవ్వడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో డ్రైవర్ జి.మణికి స్వల్ప గాయాలయ్యాయి. మాడుగుల సెక్షన్ ఆర్‌అండ్‌బీ అధికారులు తక్షణమే స్పందించి వంతెన వద్ద రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

10న దేవాలయాల భూముల శిస్తుకు వేలం

బుచ్చెయ్యపేట, జూన్ 6 : మండలంలోని వడ్డాదిలో ఈనెల 10న ఉదయం 11 గంటలకు వెంకటేశ్వరస్వామి దేవాలయానికి చెందిన ఏడు ఎకరాలు, మల్లికార్జునస్వామి దేవాలయానికి చెందిన 7.86 ఎకరాల కౌలుకు వేలం కమ్ టెండర్ నిర్వహించనున్నట్టు దేవాదాయ శాఖ ఈఓ. శర్మ తెలిపారు. 15-6-2024 నుంచి 14-6-2027 వరకు కౌలుకు గాను ఈ వేలం వేస్తున్నట్టు చెప్పారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆసక్తి గల వారు ఆ రోజు వేలంలో పాల్గొనాలని కోరారు.

మేజర్ పంచాయతీల్లో సైకిల్ జోరు

» అన్ని చోట్లా మెజారిటీ » చోడవరంలో 6,829 ఓట్ల ఆధిక్యం

చోడవరం, జూన్ 6 : ఎన్నికల ఫలితాల్లో నియోజకవర్గంలో ప్రధానమైన మేజర్ పంచాయతీల్లోనూ టీడీపీ ఆధిక్యం సాధించింది. చోడవరం మండలంలోని మేజర్ పంచాయతీలైన చోడవరంలో గత ఎన్నికల్లో వైసీపీకి వెయ్యిలోపు మెజారిటీ రాగా, ఈసారి టీడీపీకి ఏకంగా 6829 ఓట్ల భారీ మెజారిటీ రావడం గమనార్హం. గోవాడ మేజర్ పంచాయతీలో 2014 ఎన్నికల్లో 560 ఓట్లు, 2019లో 737 ఓట్లు వైసీపీకి మెజారిటీ రాగా, ఈసారి టీడీపీకి 723 ఓట్ల మెజారిటీ వచ్చింది. బుచ్చెయ్యపేట మండలం వడ్డాది మేజర్ పంచాయతీలో 2014 ఎన్నికల్లో వైసీపీకి 203 ఓట్ల మెజారిటీ రాగా, 2019 ఎన్నికల్లో 1201 ఓట్ల మెజారిటీ లభించింది.

ఈసారి మాత్రం వడ్డాది మేజర్ పంచాయతీలో టీడీపీకి 1208 ఓట్ల మెజారిటీ రావడం విశేషం. రావికమతం మండలం కొత్తకోట మేజర్ పంచాయతీలో గత ఎన్నికల్లో వైసీపీకి 1983 మెజారిటీ లభించగా, ఈసారి టీడీపీకి 1362 ఓట్ల మెజారిటీ లభించింది. అలాగే ఆదే మండలంలోని మేడివాడలో గత ఎన్నికల్లో వైసీపీకి 295 ఓట్ల ఆధిక్యం రాగా, ఈసారి టీడీపీకి 967 ఓట్ల ఆధిక్యం లభించింది.ఇక ఎప్పుడూ కాంగ్రెస్‌కు, వైసీపీకి మెజారిటీ లభించే మండల కేంద్రంలోనూ ఈసారి టీడీపీ 636 ఓట్ల మెజారిటీతో ప్రభంజనం కొనసాగించింది. మొత్తమ్మీద నియోజకవర్గంలో టీడీపీ కూటమి జోరుకు వైసీపీ దారుణంగా కుదేలైపోయింది.

బుచ్చెయ్యపేటలో మూడో స్థానంలో నోటా

బుచ్చెయ్యపేట, జూన్ 6 : చోడవరం నియోజకవర్గానికి సంబంధించి బుచ్చెయ్యపేట మండలంలో నోటా మూడువ స్థానంలో నిలిచింది. టీడీపీ అభ్యర్థి రాజుకి 25, 510 ఓట్లు, వైసీపీ అభ్యర్థి కె. ధర్మశ్రీకి 16478 ఓట్లు రాగా బీఎస్పీ అభ్యర్థి వేగి మహాలక్ష్మినాయుడుకి 327, కాంగ్రెస్ అభ్యర్థి జగతా శ్రీనివాసరావుకి 622, సీపీఎం అభ్యర్థి నవరాల గణేష్‌కి 141, స్వతంత్ర అభ్యర్థి పేరిచర్ల వివేక రాజుకి 119 ఓట్లు వచ్చాయి. నోటాకు 1040 ఓట్లు రావడంతో మూడువ స్థానంలో నిలిచింది.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

చోడవరం, జూన్ 6 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఈనెల 18 నుంచి ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ టి. రాధాకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ ఎకనమిక్స్ ఆనర్స్‌లో 60 సీట్లు, బీకాం కంప్యూటర్స్‌లో 60, బీఎస్సీ కెమిస్ట్రీలో 40, బీఎస్సీ జువాలజీ హానర్స్‌లో 40, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్‌లో 40, బీఎస్సీ ఫిజిక్స్‌లో 40 సీట్లు ఉన్నాయన్నారు.

నేడు రావికమతం మండల సర్వసభ్య సమావేశం

రావికమతం, జూన్ 6 : మండల కాంప్లెక్స్ ఆవరణలోని వెలుగు సమావేశ మందిరంలో ఎంపీపీ పైల రాజు అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరగనున్నట్టు ఎంపీడీఓ భానోజీరావు తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే ఈసమావేశానికి సభ్యులు, అధికారులు విధిగా హాజరుకావాలని కోరారు.



చంద్రబాబు పాలనతో ప్రజా సంక్షేమం

విజయోత్సవ వేడుకల్లో నాయకులు

దేవరాపల్లి, జూన్ 6 : చంద్రబాబు పాలనతో ప్రజలకు కష్టాలు తీరుతాయని మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు అన్నారు. మండల కేంద్రంలోని బీరక వీధిలో విశ్వబ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం కూటమి విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు పాలనలో ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు. జగన్‌కు ఎంతో నమ్మకంతో అధికారం ఇస్తే ప్రజలను హింస పెట్టారని, సైకో పాలనకు తగిన బుద్ధి చెప్పారన్నారు. అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యన్నారాయణమూర్తికి అత్యధిక మెజారిటీ ఇచ్చినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



భాస్కరరావుకు కేక్ తినిపిస్తున్న విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు

కూటమి విజయం పట్ల హర్షం

మాడుగుల : కూటమి అభ్యర్థి బండారు సత్యన్నారాయణమూర్తి భారీ మెజారిటీతో గెలు పొందడంతో జనసేన నాయకులు మండల కేంద్రంలోని ఉపాధి కూలీలకు గురువారం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రొబ్బా మహేష్, రాము, గల్లా గణేష్ పాల్గొన్నారు.



ఉపాధి కూలీలతో జన సైనికులు

జీవాల పెంపకంపై అవగాహన



జీవాలపై అవగాహన కల్పిస్తున్న నరసింహులు

మాడుగుల, జూన్ 6 : మండల కేంద్రంలోని అగ్రీ ల్యాబ్‌లో జీవాల పెంపకం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పశు సంవర్ధక శాఖ పాడేరు డివిజన్ ఉప సంచాలకుడు సీహెచ్ నర్సింహులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ నిర్ధారణ, వీర్యం, రైతు భరోసా కేంద్రాల క్లస్టర్ గ్రేడింగ్స్, 1962 అంబులెన్స్ సేవలు, మిల్క్ యాక్టు, గొంతు వాపు వ్యాధి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య శాఖ ఉద్యోగులు చిట్టినాయుడు, వైద్యాధికారులు, పారా వెట్ సిబ్బంది, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

చీడికాడ/దేవరాపల్లి, జూన్ 6 : క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని స్థానిక గ్రంథాలయ శాఖాధికారి జోగేశ్వరి అన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా గురువారం చీడికాడ శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటలు ఆడించి, కథలు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సాయంత్రం వేళ ఆటలు ఆడితే శరీరానికి ఉల్లాసం కలిగి ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే దేవరాపల్లిలోని శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.



ఈదురుగాలులకు కూలిన విద్యుత్ స్తంభాలు

చీడికాడ, జూన్ 6 : మండలంలో కోనాంతో పాటు పలు గ్రామాల్లో బుధవారం కురిసిన భారీ వర్షానికి, ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దీంతో ఐదు గ్రామాల్లో వ్యవసాయ బోర్లుకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. గుంటుకొత్తూరు నుంచి తోక మెట్ట మధ్యలో రోడ్డు పక్కనున్న విద్యుత్ స్తంభం పొలంలో కూలిపోగా, మరో స్తంభం రోడ్డుపై వాలిపోయింది. దీంతో బుధవారం మధ్యాహ్నం నుంచి గురువారం మధ్యాహ్నం వరకూ గుంటుకొత్తూరు, రెల్లలపాలెం, గుంటు, కొత్త వీధి, బందవీధి గ్రామాలతో పాటు వ్యవసాయ బోర్లుకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అలాగే విద్యుత్ వైర్లు రోడ్డుపై వేలాడి ఉండడంతో కోనాం సంతకు వచ్చే వ్యాపారులు,కొనుగోలుదారులు, రైతులు, స్థానికులు భయపడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. ఈవిషయమై ఏఈ నమ్మి వెంకటరావు వద్ద ప్రస్తావించగా ఇళ్లకు మధ్యాహ్నం 12 గంటలకే సరఫరా పునరుద్ధరించామని, పొలాల్లో కూలిన స్తంభాలను సరిచేయడానికి సమయం పడుతుందన్నారు.



గుంటుకొత్తూరు పొలాల్లో పడిన విద్యుత్ స్తంభం

మలేరియా పట్ల అప్రమత్తం

రోలుగుంట, జూన్ 6 : మలేరియా నివారణ మాసోత్సవాల్లో భాగంగా గురువారం కొవ్వూరు గ్రామంలో వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ వరహాలమ్మ మాట్లాడుతూ వర్షా కాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు, మలేరియా ప్రబలే అవకాశం ఉందని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ముఖ్యంగా పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చెప్పారు. దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, తదితర రోగాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు వరలక్ష్మి, ఏఎన్ఎం, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

టీచర్లకు అందని జీతాలు

... 5వ పేజీ తరువాయి

15వ తేదీ వరకు బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుండేవి. అయితే ఈ నెల నాలుగో తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం జీతాలు, పింఛన్ల గురించి పట్టించుకునేవారు కరువయ్యారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తరువాతే జీతాలు వస్తాయనే ప్రచారం జరుగుతోంది. సాధారణంగా జూన్ నెలలో ఖర్చు అధికంగా ఉంటుంది. పిల్లల ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్ వంటి కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అటువంటిది ఇప్పటివరకూ జీతాలు రాకపోతే పిల్లలను పాఠశాలలు/కళాశాలల్లో ఎలా చేర్పిస్తామని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టీఆర్ అంబేద్కర్ ప్రశ్నించారు. జీతాలు, పింఛన్ల పంపిణీ ఆలస్యం కావడానికి ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. టీచర్లు, ఉద్యోగులు ప్రభుత్వానికి వైసీపీకి వ్యతిరేకంగా ఓటేశారన్న కారణంతో ప్రభుత్వంలో ఉన్నతాధికారులు జీతాల విషయం పట్టించుకోలేదని ఎస్టీయూ అధ్యక్షులు ఈ.పైడిరాజు ఆరోపించారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరేలోగా జీతాలు, పింఛన్లు అందేలా చొరవ తీసుకోవాలని కోరారు.